# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




శ్రీ శక్తి పీఠంలో పంచమ వార్షిక బ్రహ్మోత్సవ ములు ఆరంభం

లోపలి పేజీలో


కాకినాడ | సంపుటి:01 | సంచిక:86 | శుక్రవారం | ఏప్రిల్ 11, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




# ఛీ.. ఛీ.. వీరు అధికారులేనా..?

(రామమోహన్ రెడ్డి)

"నిగ్గ దీసి అడుగు ఈ
సిగ్గులేని జనాన్ని
అగ్గితోటి కడుగు ఈ సమాజ
జీవచ్ఛవాన్ని
మారదు లోకం మారదు
కాలం
దేవుడు దిగి రాని యెవ్వరు యేమై పోని
మారదు లోకం మారదు కాలం
గాలి వాటు గమనానికి కాలి బాట దేనికి
గొర్రెదాటు మందకి మీ జ్ఞానబోధ దేనికి
యే చరిత్ర నేర్చుకుంది పచ్చని పాఠం

-మంత్రి మనోహరా ఈ మాయగాళ్ల మాటేమిటీ..

-ఇందులో జనసేన నాయకుడున్నాడట..

-బియ్యం కెటుగాళ్లకు కూడా పార్టీ సపోర్ట్ ఇస్తుందా...

-గన్నీ బ్యాగులతోనే గ్యాంబ్లింగ్ చేస్తున్నారే...

-నిత్యం రద్దీ గా ఉండే నగరంలోనే ఇలా ఉంటుంటే..

-నరేంద్రుడి నయా మోసం నేడే తెలిసిందా..

-నాటి 700 బస్తాలు మాటేమిటి..

-డీలర్లను వదిలారు.. ఎండియు లను కొట్టారు..

-సీజ్ చేస్తే తాళాలు పగలగిట్టి బియ్యం ఎత్తు కెళ్లినా...

-సింగ్ నగర్ కేసు పెట్టినా తీరు మారక పోయే...

-విజిలెన్స్ సీఐ ఉమర్ కే సిఫార్సు చేసిందెవరు..

-బియ్యం దొంగల వెనుక ఉన్న గజ దొంగ ఎవరూ...

-ఈ దొంగలు ..ఆ దొంగల దోబూచులాటకు దండన లేదా..?

-

ఈ బియ్యం దొంగల ముఠా మామూళ్ల మత్తులో ఉన్నారా.. డిఎస్ ఓ ,ఏ ఎస్ ఓ లు దండుగా ఉన్నట్లేగా..! డీటీ, ఆర్ ఐ లే వీరికి అండనా.

!

ఈ నీతి లేని అధికారులు నిజాలు తెలుసుకునేదెన్నడో ఈ మాయగాళ్లను మూసివేసేదెన్నడో..?

యే క్షణాన మార్చుకుంది జిత్తుల మార్గం
రామబాణమార్పిందా రావణ కాష్ఠం
కృష్ణ గీత ఆపిందా నిత్య కురుక్షేత్రం
నిగ్గ దీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్ని
అగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్ని
మారదు లోకం మారదు కాలం
పాత రాతి గుహలు పాల రాతి గృహాలయినా
అడవి నీతి మారిందా ఎన్ని యుగాలయినా
వేట అదే వేటు అదే నాటి కథే అంతా
నట్టడవులు నడివీధికి నడిచొస్తే వింతా
బలవంతులె బ్రతకాలని సూక్తి మరవకుండా
శతాబ్దాలు చదవలేదా ఈ అరణ్యకాండ
నిగ్గ దీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్ని



అగ్గితోటి కడుగు ఈ సమాజ
జీవచ్ఛవాన్ని
మారదు లోకం మారదు కాలం
దేవుడు దిగి రాని యెవ్వరు యేమై
పోని

మారదు లోకం మారదు కాలం"అని సిరి వెన్నెల సీతారామశాస్త్రి ఆనాడు ఎందుకు అలా అన్నాడో ఈ నాటి వ్యవస్థ తీరు చూస్తే నిజమే కదా అన్న మీమాంసకు రావాల్సి వస్తుంది.

మిగతా 2లో

## వక్ఫ్ చట్టాన్ని సస్పెండ్ చేయండి

### -కేంద్రానికి మాయావతి విజ్ఞప్తి

వక్ఫ్ చట్టంలోని నిబంధనలను పునఃపరిశీలించి, ప్రస్తుతానికి దానిని నిలిపివేయాలని బహుజన్ సమాజ్



పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి గురువారం కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డ్‌లో చేర్చడానికి వీలుకల్పిస్తూ నిబంధనలు మార్చడం ఏమాత్రం మంచిది కాదని ఆమె అన్నారు.వక్ఫ్ సవరణ చట్టంపై ఏప్రిల్ 3న లోక్‌సభలో ఓటింగ్ జరిగింది. ఈ బిల్లుకు అనుకూలంగా 288 మంది సభ్యులు, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. దీనితో లోక్ సభలో చాలా సులువుగా ఈ బిల్ల్ పాస్ అయిపోయింది.

ఏప్రిల్ 4న ఈ బిల్లుపై రాజ్యసభలో 13 గంటలకు పైగా చర్చ జరిగింది. తరువాత జరిగిన ఓటింగ్‌లో ఈ బిల్లుకు 128 మంది సభ్యులు అనుకూలంగా, 95 మంది సభ్యులు వ్యతిరేకంగా ఓటు వేశారు. దీనితో రాజ్య సభలోనూ ఈ బిల్లు ఆమోదం పొందింది. ఈ విధంగా పార్లమెంట్ ఆమోదంతో వచ్చిన బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏప్రిల్ 5న ఆమోద ముద్ర వేశారు. దీనితో ఇది చట్టంగా మారింది. ఈ చట్టం ఏప్రిల్ 8 నుంచే అమల్లోకి వచ్చింది.



2

## జగన్ 2.0 మీరు కోరుకున్న విధంగా ఉంటుంది..!

అబద్దపు హామీలతో బాబు ప్రతి వర్గాన్ని మోసం చేశారు

అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అటకెక్కించారు

హామీల అమలుకు సాకులు వెదుకుతు న్నాడు

విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు పూర్తిగా నిర్వీర్యం

సీఎం చంద్రబాబుపై మాజీ సీఎం వైయస్ జగన్ ఫైర్



## ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణ వేదిక సిద్ధం

– టీటీడీ, జిల్లా అధికారుల సమన్వయంతో విస్తృతమైన ఏర్పాట్లు


– భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, మజ్జిగ

– భక్తులకు తలంబ్రాల ప్యాకెట్లు సిద్ధం

- టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్ నాయుడు

2





# శభాష్.. చంద్రన్న..

-స్వేచ్ఛకు కూడా హద్దులుంటాయిగా..

-సస్పెండ్, కేసంటే తప్పయిందని అనడం...

-చెప్పుతో కొట్టి గోదానం చేస్తే సరిపోతుందా...

-విమర్శించు అది సహేతుకంగా. ఉండాలి...

-స్థాయి తప్పి ప్రవర్తిస్తే శిక్ష పడాల్సిందే...

-నేడు చేసింది నాడు జగన్ చేసింటే...

-ఈ చిల్లర రాజకీయాలు ఇలా ఉండెవి కావుగా...

-రాజకీయ పరిపక్వత లేకపోతే రాక్షసత్వం వస్తుందే...

-కారు కూతలు కూసి కాళ్ళు పట్టుకుంటావా...

-బాబు దార్శనికత ను దెబ్బతీయడం కాదా...

-మహిళ అంటే ఏ పార్టీఅయిన మహిళే...

-పాలసీని విమర్శించు...పరువు తక్కువ కూతలు కాదు...

-ఇలాంటి వారితోనే పార్టీల పరువు పోయేది...

-జగనన్న ఇక నైన ఆలో చించు...

-మీ సోషియల్ మీడియాను నియంత్రణ చేయండి...

-అసలు ఈ "ట్యూబ్" లపై నియంత్రణ చేస్తే...

-ఇదే కదా విలువల్లేని జర్నలిజం...

-ప్రాథమిక పరిజ్ఞానం లేని జర్నలిజం కూడా ఒక జర్నలిజమేనా...

-కొన్నింటికి టిజి సీయం రేవంత్ రెడ్డే కరెక్ట్...

-నాయకులారా ఆలోచన చేయండి...

-నీచమైన సంస్కృతి కి స్వస్తి పలకండి...

-పాలక పక్షమా పటిష్ఠ చర్యలు చేపట్టండి ..

-ప్రజాస్వామ్య విలువలు కాపాడండి...

-పరువు తక్కువ పను లొద్దు... ప్లీజ్...





(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

మనది విశాలమైన ప్రజాస్వామ్య వ్యవస్థ. ఈ ప్రజా స్వామ్య వ్యవస్థలో మనందరికీ స్వేచ్ఛ స్వాతంత్ర్యం అనేవి చాలా మెండుగానే ఉన్నాయి.కానీ ఇటువంటి ప్రజాస్వామ్య వ్యవస్థలో కలుపుమొక్కలుగా చేరి పైకి ఎదగడం కోసం రాజకీయం అనే ముసుగు వేసుకున్న కొంతమంది నీచ కుటిల బుద్ధి కలిగి చదువు కున్న మేధావుల్లాగ ఉన్న ప్రబద్దులు చేసే వ్యర్థ ప్రసంగా లతో రాజకీయాలు భ్రష్టుపట్టి పోతున్నాయని చెప్పడం లో సందేహం లేదు.78 ఏళ్ల స్వతంత్ర్య భారత వనిలో ఎందరో పుట్టారు గిట్టారు.కానీ ప్రపంచం ఏంతో వేగం గా అభివృద్ధి చెందుతున్నా సగటు మనిషి ఆలోచన విధానంలో మార్పు అనేది రాకపోవడం దురదృష్టవ కరం.ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవా లయం అన్న సూక్తి రాతల కే పరిమితం అయి పుస్తకా ల్లో నిక్షిప్తమై ఉండటం తప్ప మనుషుల మస్తిష్కమ్ లోకి ఎక్కించు కోక పోవడంతో మానవ తప్పిదాలు బోలెడు జరుగు తున్నా యి ఇంతకీ ఏమిటా ఇది అంటే...ఈ రో జు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు క్షణాల్లో తీసు కున్న గొప్ప నిర్ణయం కు

మిగతా 2లో

2 శుక్రవారం ఏప్రిల్ 11 2025
ప్రజాభూమి

## పలాస ఎల్ సి రైల్వే గేటును ఢీకొన్న లగేజ్ ఆటో

ప్రజాభూమి పలాస:
పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఎల్సీ రైల్వే గేటును గురువారం మధ్యాహ్నం లగేజ్ ఆటో ఢీకొంది రైల్వే అధికారులు వచ్చేలోపు ఆటో డ్రైవర్ అక్కడ నుండి పరారయ్యాడు ఈ ప్రమాదంలో గేటు విరగడంతో విషయం తెలుసుకున్న రైల్వే అధికారులు హటావోటిన మరమ్మత్తులు చేపట్టారు మండుటెండలో ఇరువైపులా వాహనాలు బారులు తీరగా ప్రయాణికులు తీవ్రెక్కట్లు పడ్డారు ఎస్యం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని రైల్వే



గేటుకు ఇరువైపులా ట్రాఫిక్ లో క్రమబద్ధీకరించారు

## ఛీ....ఛీ....వీరు అధికారులేనా..?

మొదటిపేజీ తరువాయి
ఎందుకంటే రాజకీయ నాయకుల స్వార్ధం అధికారుల దనదాహం అవినీతి పరుల అరాచకం నీతి లేని వ్యవస్థల వల్ల పేదవాడు కాసింత అన్నము కూడా కాళీ కడుపులో నింపుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఇంకా ఉండిపోవడం సగటు మనిషి చేసుకున్న పాపం గా అభివర్ణించాలి.ఒక నాడు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అన్నామో రామచంద్ర అని విలపించటం చూసి అన్న నందమూరి తారకరామారావు కిలో రెండు రూపాయల రేషన్ బియ్యాన్ని ఇచ్చి కొట్లాది మంది పేద ప్రజల కడుపు నింపి ఆ కుటుంబాలలో ఆకలి చావులు లేకుండా చేశారు. అలాంటి మహత్తరమైన పథకాన్ని ప్రభుత్వాలు మారినా...ముఖ్యమంత్రులు మారినా పేదవాడి బియ్యాన్ని మాత్రం ఆపకుండా ఇస్తున్నారు. అయితే ఇలా ఇస్తున్న బియ్యాన్ని కొంతమంది రేషన్ దొంగలు తమ స్వార్థపూరిత ప్రయోజనాల కోసం అమాయక ప్రజలకు మోసపూరిత మాటలు చెప్పి మూటలకు మూటలు మాయం చేసి నీతి లేని అధికారులను మామూళ్ల మత్తులోకి దించి పరాయి రాష్ట్రాలకు అమ్ముకుని కోట్ల రూపాయలు కూడబెట్టుకుని జీవిస్తున్నారు. గతంలో పట్టుబడిన వేరే సంచుల్లోకి మార్చేసి రహస్యం గా అక్రమ రవాణాచేసే వారు.కానీ గత ప్రభుత్వ పాలనా వైఫల్యం కారణంగా అక్రమాలు, దోపిడీ,దౌర్జన్యాలు బరితెగింపు అనేవి ఎలా చేయాలో బాగా వంట పట్టించుకున్న ఈ బియ్యం కేటుగాళ్లు బలుపు మాటలు,బజారు రౌడీలు గా ప్రవర్తన కలిగి బహిరంగంగా ప్రభుత్వం సరఫరా చేసే గన్నీ బ్యాగులతో సహా కొరియర్ వ్యానులు ఇతర అందమైన వాహనాలతో గొడౌన్ లకు తరలించి అక్కడ నుండి ఐచర్, పది, పద్నాలుగు టైర్ల లారీల ద్వారా ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలల దాటినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు పేదల పక్షపాతిగా ఉన్నా,తన కొడుకు కు ప్రమాదం జరిగిన బరువెక్కిన గుండెలో ఇచ్చిన మాట పేద ప్రజలే ముందు అని గిరిజన ప్రజలతో ముచ్చటించి ఆతరువాత తన కుమారుడిని కోసం బయలు దేరి వెళ్లిన జనసేనాని పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ పేరు చెప్పి జనాల నోటికాడి కూడు దోచుకుంటున్న ఈ బియ్యం దొంగలకు భయం కల్పించలేక పోతున్నారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. గత రెండు మూడు రోజులు గా పట్టుబడిన వారు బియ్యం డాన్ లంటూ సోషియల్ మీడియా లో వైరల్ అవుతుంటే ఇది మన ప్రజాస్వామ్య మేనా లేక పాకిస్తాన్ లో ఉన్నామా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం లో అడ్డగోలుగా దోచుకున్న రేషన్ డాన్ నరేంద్ర, కృష్ణ లంక సుబ్బారావు లు కూటమి ప్రభుత్వం లో కూడా అదే పంథా నడి పిస్తున్నారంటే జిల్లా స్థాయి సీవీల్ సప్లై అధికారులకు వారికి అనుబందంగా ఉన్న కింది స్థాయి అధికారుల కళ్ళకు ఏ పొరలు అడ్డుపడ్డాయని అనుకోవాలో అర్థం కావడం లేదు. ఇదే విజిలెన్స్ సీఐ ఉమర్ గతంలో నరేంద్రుడు గొడౌన్ ను సుబ్బారావు ద్వారా తెలుసుకుని 700 వందల బస్తాల బియ్యం ఉన్న గోడౌన్ కు తాళాలు వేస్తే ఈ నరేంద్రుడు ఓ రోజు అర్ధరాత్రి తాళాలు పగలగొట్టి నిల్వ ఉన్న బియ్యాన్ని తరలించబోతుండగా సమాచారం తెలుసుకున్న సీఐ ఉమర్ అక్కడి వెళ్లి ఇద్దరు ఎండియు వాహన దారులన్ని గూబ గుయ్ మనిపించి మరో ఇద్దరి డీలర్లను కొన్ని అజ్ఞాత శక్తుల మేరకు వదిలి ఈ నరేంద్రుడు మీద మరో ఇద్దరు ఎండియు వాహన యజమానుల మీద సింగ్ నగర్ పోలీస్ స్టేషన్లో కేసు ఫైల్ చేసినట్టుగా పుకార్లు షికార్లు గా వినిపిస్తున్నాయి. ఈ నరేంద్రుడు వెనుక కొన్ని అరాచక శక్తులు బలమైనవి ఉన్నాయనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.

పామర్రు టు బెజవాడ జర్నీ లో సింగ్ నగర్ ప్రాంతాన్ని అడ్డాగా చేసుకుని రేషన్ దందా కొనసాగిస్తూ గత బుడమేరు వరదల్లో వరద బియ్యం లో తేడాలు వచ్చి ఇంకొక వ్యాపారిపై ఓ నకిలీ విలేకరి తో కలిపి ఏలూరు కేంద్రంగా నకిలీ పిడిఎఫ్ మార్ఫింగ్ చేసిన ఘనత కూడా ఈ డాన్ నరేంద్ర కే దక్కుతుందని మీడియా వర్గాలు గుసగుసలాడుతున్నాయి. ఇక పటమట పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన పిడిఎస్ రైస్ డాన్ ఓ పత్రికా లో పనిచేసి ప్రస్తుతం పని చేస్తున్నాడో లేదో తెలియని వైచిత్రి ఉన్న ఓ ఎస్వీ రంగారావు లాగా ఈయన అక్రమ వ్యాపార సామ్రాజ్యానికి అండగా ఉంటూ ఈయన అక్రమ బియ్యం పట్టుబడితే ఆయన రంగంలోకి దిగి ముందు బెదిరించటం, ఆ తరువాత బయపెట్టడం ఆ తరువాత బుజ్జగించేందుకు ప్రయత్నాలు చేసి సుబ్బారావు వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయ లు లాగా అయ్యేలా అన్నీ దగ్గరుండి చూసుకుంటున్నారనే విషయాలు వెల్లడవుతున్నాయి. ఇంత జరుగుతున్న సీజ్ ద షిప్ అని ద్వారంపూడి ని సైలెంట్ చేసారే తప్ప దారిలో ఉన్న వందలాది బియ్యం మాఫీయా వారిని వీరి దారిలోకి తెచ్చుకుని ఆమ్యామ్యా లు చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాకపోతే రేషన్ బియ్యం పంపిణీ కోసం ప్రభుత్వం ఒక పెద్ద వ్యవస్థ నడుపుతుంటే నడిరేయి లో నేషనల్ హైవే ద్వారా తరలింపు చూస్తుంటే విజిలెన్స్, ఎన్ఫోర్స్ మెంట్ ,సీవిల్ సప్లై, పోలీసు వీరందరికి తెలియకుండా ఇంత జరుగుతుందా అంటే అది అందరికీ తెలిసిన సత్యమే గా అన్నది వినిపిస్తుంది.ఇలాంటి పరిస్థితుల్లో ఏ ప్రభుత్వం ఉన్నా ఏమి చేయ లేదన్న సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఇక ఇలాంటి దిక్కుమాలిన వ్యవస్థ లో పేద ప్రజలు బ్రతుకుతున్నారంటే అది వారి దౌర్భాగ్యం గా భావించి జీవించక తప్పదు అన్న భావన వ్యక్తం అవుతోంది.

## శభాష్.. చంద్రన్న...

మొదటిపేజీ తరువాయి
ఆయన్ని ఎన్ని విధాలుగా మెచ్చుకున్న అది అతిశయోక్తికాదు. ఐటీడీపి నేత కిరణ్ మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కాగా చలించిన ముఖ్యమంత్రి వెంటనే కిరణ్ ను సస్పెండ్ ఆపై అరెస్ట్ కూడా చేయమని అదేశాలు ఇవ్వడం ఆయన దార్శనికత ను తెలియజేస్తుంది.ఒకవైపు రాజకీ యాల్లో ఇలాంటి హుందాతనం కలిగిన నాయకులు ఉండటం సంతోషంగా భావిస్తూ మరోవైపు అదే రాజకీయల్లో నైతిక విలువలు, కుటుంబ విలువలు లేని వారు ఉండటం కూడా చూస్తే అసహ్యంతో పాటు ఒకింత ఆవేదన కలుగుతుంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిన్న రాప్తాడు పర్యటన లో పోలీసుల పై చేసిన వ్యాఖ్యలకు అటు సంబంధిత అధికారులు, హోమ్ మంత్రి ఇతర ప్రజాప్రతినిధులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నా అవి కూడా కొంత సమాజ హితం లేక పోయిన ప్రస్తుత పరిస్థితుల్లో ఇది ఇంతేలే అనుకోవడంతో సరిపోయింది. ఇదంతా రాజకీయ చదరంగంలో సాధారణం అయినప్పటికీ పెరిగిన పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం తో స్వేచ్ఛ అన్న అర్థం కూడా సరిగా తెలియని పవిత్రమైన జర్నలిజం ఇప్పటికే భ్రష్టు పట్టి పోతున్న తరుణంలో విలువలు విశ్వసనీయత లేని చదువుకున్న కొందరు అజ్ఞానులు యూట్యూబ్ ల పేరుతో విశ్లేషకులు తా అవతార మెత్తిన కొందరితో చర్చా కార్యక్రమాలు పెట్టడంతో ఇటు ట్యూబ్ లు ఆటు ఈ నవీన విశ్లేషకులు వారి ఇష్టానుసారంగా మాట్లాడం జరుగుతోంది. అందులో భాగమే ఐటీడీపి నేత కిరణ్ సస్పెండ్,అరెస్ట్ ఉదంతం. ఇతను గొప్ప మేధావి కావచ్చు.. ఒక పార్టీ బాధ్యతలు చేపట్టిన తరువాత స్థాయి ఎదయున సమాజ నిర్మాణానికి అవసరమైన మేరకు నడవ డిక ఉండాలే తప్ప ప్రతిపక్షాలు ఏది చేసిన వారికి సహేతుకంగా విమర్శలు చేయాలే తప్ప వ్యక్తి గత దూషణ అనేది చాలా ప్రమాదం అన్న కనీస జ్ఞానం లేకుండా ఒక మహిళ పై ఇలా చేయడం క్షమించారనిదే అవుతుంది.వైఎస్ జగన్ వైసీపీ పార్టీ విధానాలు నచ్చలేదు కాబట్టి ప్రజాతీర్పు ఇచ్చారు.. అందుకే ప్రతిపక్ష హోదా లేదు.కేవలము విధానపరమైన అంశాలపై అనేక మార్లు మాట్లాడిన పర్వాలేదు కానీ ఒక కు టుంబ సభ్యులను దారునాతి దారుణంగా అవమాకరంగా మాట్లా డటం అనేది చాలా పెద్ద తప్పే అవుతుంది. ఇక్కడ విజ్ఞులైన ప్రజలు రాజకీయ నాయకులు మేధావులు ఆలోచన చేయాలి. పవిత్రమైన దేవాలయం లాంటి శాసనసభ, శాసన మండలి లో కూడా కుటుంబ విలువలు దిగజార్చి మాట్లాడం నీతి మాలిన చర్యే అవుతుంది.గత ప్రభుత్వ హయాంలో ఉభయ సభల్లో కూడా మంత్రులు,అంతకుముందు టిడిపి సభ్యులు కూడా విచక్షణ అన్నది కోల్పోయి మాట్లాడటం జరిగింది. అంటే రాజకీయం అంటే ఏదయినా చేయొచ్చు మో అన్న ఆలోచన కు ఈ నేతల మాటలు అనిపించాయి.అందుకే ఈనాడు ఈ సమాజం ఇలా తగలదడిందని కొందరు మేధావులు అభిప్రా యం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వివాస్పద వ్యాఖ్యలు మూ లంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మీడియా పై సహనం కోల్పోయి విమర్శలు చేయడం జరిగింది. అంటే మీడియా అన్నది కూడా సమాజ హితం కోసం కాకుండా వారి హితం కోసం చూసుకుని రాజకీయ పార్టీల చేతుల్లో కీలు బొమ్మలుగా మారి వారికి మోకరిల్లడం తో నేడు అనేకమైన శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పడంలో సందేహం లేదు.కావున ఇప్పటికయిన ప్రభుత్వ పెద్దలు ,రాజ కీయ నాయకులు అది ఏ పార్టీ వారైన సంస్కరణలు తీసుకొచ్చి ప్రజా ప్రయోజనాల కోసమే నిజాయితీగా పనిచేస్తూ మిగిలిన వ్యవస్థలను కూడా నీతి వంతంగా ఉండేలా చూడాలని ఆశిద్దాం

## జగన్ 2.0 మీరు కోరుకున్న విధంగా ఉంటుంది..!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఈసారి కచ్చితంగా మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.. జగన్ 2.0 పాలన మీరు కోరుకుంటున్నట్టుగా ఉంటుంది అని ఏపీ మాజీ సిఎం జగన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు పాలనలో ఏపీ పాత బీహార్ లా తయారైందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆరోపించారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేని సీఎం చంద్రబాబు నాయుడు.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ జగన్ధ యృబట్టారు.తాడేపల్లి లోని వైసీపీ కేంద్ర కార్యాల యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో గురువారం వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జగన్ మాట్లాడు తూ.. 'మనం మంచి చేశాం కాబట్టే ఇవాళ వైసీపీ నేత లు గర్వంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నాం. వైసీపీకి మొదటి బీజం కర్నూలు జిల్లా నల్లకాలువలోనే పడింది. కేవలం ఇచ్చిన మాటకోసం.. ఎందాకైనా వెళ్లాం. ఆ ప్రస్థానంలో వైసీపీ ఆవిర్భవించింది. బలమైన పార్టీగా ఎదిగింది. ఆరోజు నుంచి ఈరోజు వరకూ విలువలు, విశ్వసనీయతకు అర్థం చెప్పిన వైసీపీలో ఈ రెండింటిని చూసి తనతో పాటుగా అందరూ అడుగులో అడుగు వేశారన్నారు. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మా రు. ప్రతి ఇంటికీ తన మనుషులను చంద్రబాబు పంపా రు. కరపత్రాలు, బాండ్లు చంద్రబాబు పేరిట పంచారు. ప్రతి వర్గాన్నీ మోసం చేశారు. పదిశాతం ప్రజలు జగన్ చేశాడు కాబట్టి, చంద్రబాబుకూడా చేస్తాడని నమ్మారు కాబట్టే 50 శాతం నుంచి 40 శాతానికి వైసీపీ ఓటు షేరు తగ్గింది. చంద్రబాబు వచ్చి 11 నెలలు అయిపోయింది. రెండు బడ్జెట్లు పెట్టిన చంద్రబాబు హామీలు నెరవేరుస్తాడని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. హామీలు అమలు చేయాలంటే భయం వేస్తుందంటూ చంద్రబా బు రాష్ట్రానికున్న అప్పులపై అబద్ధాలు చెప్తున్నారన్నారు జగన్.వైసీపీ అన్నా.. వైసీపీ కార్యకర్త అన్నా కూడా చంద్రబాబుకు భయం. హామీల అమల్లో, పాలనలో ఘోరంగా ఆయన విఫలమయ్యారు. టీడీపీ కేడర్, నాయకులు ప్రజల దగ్గరకు వెళ్లే పరిస్థితి లేదు. ప్రజల దగ్గరకు వెళ్తే కచ్చితంగా నిలదీస్తారు. అందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన చేస్తున్నారు. అవినీతి విచ్చలవిడిగా కొనసాగుతోంది. ప్రతి గ్రామంలోనూ మద్యం షాపులు, బెల్టుషాపులు యధేచ్ఛగా వెలిశాయి. పేకాట క్లబ్బులు, ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియాలు నడుస్తున్నాయి. వ్యవస్థలన్నీ పూర్తిగా నాశనం అయిపోయాయి. చంద్రబాబు పాలనలో ఆరు నెలలు తిరక్కముందే ప్రజలకు తోడుగా మనం నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది.. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికలో వైసీపీ 10కి 9 చోట్ల గెలిచింది.. అక్కడ గెలవాల్సింది వైసీపీ అయితే అక్కడ ఎన్నికను తారుమారు చేయడా నికి ప్రయత్నిం చారు. కోర్టు ఆదేశాలతో ఎంపీటీసీలకు భద్రత ఇవ్వాల్సింది పోయి, పోలీసులే ఎంపీటీసీలను బెదిరిం చే కార్యక్రమాలు చేశారు. రామగిరి ఎస్సై, ఎంపీటీసీల వాహనం ఎక్కాడు. వీడియో కాల్లో ఎమ్మెల్యేతోనూ, ఎమ్మెల్యే కుమారుడితోనూ టీడీపీకి అనుకూలంగా ఓటేయమని బెదిరించారు. వైసీపీ పార్టీ ఎంపీటీసీలు ఎన్నిక సమయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. వేరే మండల కేంద్రానికి తీసుకెళ్లి బైండోవర్ చేసే కార్యక్రమం చేశారు. దీనికి వ్యతిరేకంగా ధర్నాచేస్తే పార్టీ జిల్లా అధ్యక్షురాలు మీద, ఇన్ఛార్జి మీద కేసులు పెట్టారు. దీని తర్వాత మన పార్టీ తరఫున యాక్టివ్గా ఉన్న లింగమయ్యను హత్యచేశారని ఆరోపించారు.. ఇంత లా దిగజారిపోవాల్సిన అవసరం ఉందా.. ఏపీ పూర్వపు బిహార్ రాష్ట్రంలా తయార య్యింది.. ఇలాంటి పరిస్థితు ల మధ్య మనం యుద్ధం చేస్తున్నాం.. కష్టాలు అనేవి శాశ్వతంగా ఉండవు.. పార్టీ నాయకులు, కార్యకర్తలు గట్టిగా నిలబడాలి.. వైసీపీ కచ్చితంగా అధికా రంలోకి వస్తుంది.. జగన్ 2.0 లో ప్రతి కార్య కర్తకు జగన్ భరోసాగా ఉంటాడని స్పష్టం చేశారు. సమావేశానికి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, మేయర్ బీవై రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు శ్రీదేవి, శిల్పా రవి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ సహా పలువురు నేతకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు..

## పలాస -కాశీబుగ్గ మైనార్టీలపై దాడులు ఆపాలి

ప్రజాభూమి పలాస:



కుల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో వాడవాడల అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని గురువారం కే ఎన్ పి ఎస్ నాయకులు కరపత్రాలు విడుదల చేశారు ఈ సందర్భంగా కె ఎన్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి ప్రభాకర్ మాట్లాడుతూ పూలే జన్మదినం అయిన ఏప్రిల్ 11 నుంచి అంబేద్కర్ జన్మదిన ఏప్రిల్ 14 వరకు దేశంలోనే పీడత కులాల ప్రజలు వేడుకలు జరుపుకోవాలని అన్నారు దళితులు ఆదివాసులు బీసీ మైనారిటీలపై దాడులు ఆపాలని అన్నారు.

## సమస్యలుపరిష్కరించాలంటూ ఏపీ పి టీడీ నిరసన

ప్రజా భూమి పలాస:



ఏ పి పి టి డి నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ ఏపీ గురువారం ఎం డి కి తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతిపత్రం అందజేశారు ఉద్యోగ భద్రత సర్క్యులర్ 1/20 19 ను వెంటనే అమలు చేయాలని కోరారు అక్రమ సస్పెన్షన్లు అక్రమ రిమూవల్స్ ను వెంటనే ఆపాలన్నారు నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు గ్యారేజీ ఉద్యోగులు అపరిశ్రుత సమస్యలను వెంటనే పరిష్కరించాలని మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లలు సంరక్షణ సెలవులు వెంటనే మంజూరు చేయాలని కోరారు నాన్న ఆపరేషన్ ఉద్యోగులు పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగులకు అనారోగ్య సెలవులకు పూర్తిచేతం చెల్లించాలని 114 జీవోలో పొందుపరిచిన మేరకు నైట్ అవుట్ అలవెన్సును 150 నుంచి 400 వరకు చెల్లించాలని కోరారు అవుట్ నర్సింగ్ ఉద్యోగులకు సమస్తపరంగా వేతనాలు చెల్లించాలన్నారు ఏపిఎస్ ఆర్టీసీలో ఉన్న విధంగానే క్యాడర్ స్ట్రెంత్ అమలు చేయాలన్నారు డిస్టెన్స్ లో ఎద విధంగా కొనసాగించాలన్నారు అవుట్ నర్సింగ్ ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణ వేదిక సిద్ధం







ప్రజాభూమి ఒంటిమిట్ట:
ఒంటిమిట్టలో శుక్రవారం సాయంత్రం 6:30 నుండి రాత్రి 8:30 గంటల మధ్య శ్రీ సీతారామ కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు చెప్పారు. ఒంటిమిట్ట ఆలయ ప్రాంగణంలోని పరిపాన భవనం మీటింగ్ హాల్లో ఛైర్మన్, ఈవో జె.శ్యామలరావు, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జేఈవో వీరబ్రహ్మం, జెసి అదితి సింగ్, ఎస్పీ ఈజీ. అశోక్ కుమార్, సివిఎస్వో హర్షవర్ధన్ రాజుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఏకశిలానగరంలో ఏప్రిల్ 11న జరుగనున్న శ్రీ సీతారాముల కళ్యాణాన్ని టిటిడి, జిల్లా యంత్రాంగం సమన్వయంతో వైభవంగా నిర్వహిస్తాం.

ముఖ్యమంత్రివర్యులు పట్టువస్త్రాలు సమర్పణ-
శ్రీ సీతారాముల కల్యాణం సందర్భంగా ఏప్రిల్ 11న సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు - భువనేశ్వరి దంపతులు స్వామివారి కల్యాణోత్సవానికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న 147 గ్యాలరీలలో 60 వేల మంది సౌకర్యవంతంగా కూర్చుని వీక్షించేందుకు ఏర్పాటు చేశాం.ప్రతి గ్యాలరీలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారామెడికల్, టిటిడి ఉద్యోగులు, పోలీసు, శ్రీవారి సేవకులు ఉండేలా చర్యలు చేపట్టాం.కల్యాణ వేదిక ప్రవేశ ప్రారంభంలో తలంబ్రాలు పంపిణీ కోసం తొలిసారిగా ప్రత్యేకంగా 28 కౌంటర్లు ఏర్పాటు చేశాం.కళ్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి భక్తుడికి ముత్యాల తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, కంకణం, అన్నప్రసాదాలు అందించేలా పటిష్ట ఏర్పాట్లు చేపట్టాం.నడిచి వచ్చే భక్తుల సౌకర్యార్థం 11 ప్రాంతాలలో ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు చేశాం. ఇందులో పానకం, మజ్జిగ, చలివేంద్రం, వాటర్ కూలర్లు, పోలీస్, మెడికల్ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకున్నాం. ఆలయ సమీపంలో 3 వేల మంది భక్తులు వేచి ఉండేందుకు, క్యూ లైన్లలో వెళ్ళేందుకు జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశాం.శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో ఉండే భక్తులతో పాటు, కల్యాణం వీక్షించేందుకు వచ్చిన భక్తులందరూ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేలా 23 ఎల్ ఈడీ స్క్రీన్ లు ఏర్పాటు చేశాం.

నిఘా మరియు భద్రత:- టిటిడి విజిలెన్స్ విభాగం నుండి 400 మంది, జిల్లా పోలీస్ యంత్రాంగం నుండి 2500 మంది భద్రతా సిబ్బందిని నియమిస్తున్నాం. అదేవిధంగా 130 సిసి కెమెరాలు, 07 డ్రోన్ లు ఏర్పాటు. కామన్ కమెండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు చేపట్టాం. ఫైర్ ఇంజన్లు, డిజాస్టర్ మేనేజ్మెంట్ టీంలను ఏర్పాటు చేశాం.కళ్యాణానికి విచ్చేసి భక్తులు వాహనాల పార్కింగ్ కొరకు సాలాబాద్ వద్ద 2, సాయి నగర్ వద్ద 3 పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేశాం.సాలాబాద్ జంక్షన్ నుండి సాయినగర్ వరకు దాదాపు 21 కి.మీ మేర లైటింగ్, సూచిక బోర్డులు, మొబైల్ పెట్రోలింగ్, పర్యవేక్షణ టీంలు ఏర్పాటు.

అన్నప్రసాదాలు:- బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఉదయం నుండి రాత్రి వరకు ఆలయ ప్రాంగణంలో, కల్యాణ వేదిక వద్ద అన్నప్రసాద వితరణ జరుగుతొంది.- కల్యాణాని వీక్షించేందుకు గ్యాలరీలలో వేచి ఉండే భక్తులకు సాయంత్రం నుండి లెమన్ రైస్, చక్కర పొంగలి, బిస్కెట్ ప్యాకెట్, కారాసు అందిస్తాం.దాదాపు 3 లక్షల తాగునీరు బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తాం.రవాణా- ఆర్టిసి ద్వారా కడప నుండి ఒంటిమిట్ట వరకు 85 బస్సులతో 425 ట్రిప్పులు, రాజంపేట నుండి ఒంటిమిట్ట వరకు 40 బస్సులతో 220 ట్రిప్పులు అనగా మొత్తం 645 ట్రిప్పుల ద్వారా భక్తులకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాం. ట్రాఫిక్ డైవర్షన్ ప్రాంతాల నుండి కల్యాణ వేదిక వరకు టీటీడీ 20 ఉచిత బస్సులు ఏర్పాటు చేసింది. పుష్పాలంకరణలు:- కల్యాణ వేదిక, ఆలయం, పరిసర ప్రాంతాల్లో 12 టన్నుల సాంప్రదాయ పుష్పాలు, లక్ష కట్ ఫ్లవర్స్ తో పుష్పాలంకరణలు చేసేందుకు చర్యలు తీసుకున్నాం.

వైద్యం:- 13 వైద్య శిబిరాలు, 250 మంది పారామెడికల్ సిబ్బంది, 35 మంది వైద్య నిపుణులు, 8 అంబులెన్స్ లు, అగ్నిమాపక సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

పారిశుద్ధ్యం:- కళ్యాణ వేదిక ఆలయ పరిసరాలలో 250 మరుగుదొడ్లు, టిటిడి జిల్లా యంత్రాంగం సమన్వయంతో 3,268 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తారు.

డిప్యూటేషన్ సిబ్బంది - శ్రీవారి సేవకులు:- 500 మంది టీటీడీ డిప్యూటేషన్ ఉద్యోగులు, 2500 మంది శ్రీవారి సేవకులు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందిస్తారు.

ఎస్వీబీసీ :- శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల వీక్షించేందుకు వీలుగా హెచ్డి క్యాలిటీతో ప్రత్యక్ష ప్రసారం అందిస్తాం. అంతకుముందు ఛైర్మన్ టీటీడీ, జిల్లా అధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.

అక్టోబర్,



ప్రజాభూమి



## అంగన్వాడి విద్యార్థులకు, సిబ్బందికి ఆత్మబంధువులం సేవా సంఘం వితరణ.

ప్రజాభూమి,బుట్టాయిగూడెం.



ఆత్మబంధువులం సేవా సంఘం (తాడేపల్లిగూడెం) ఆధ్వర్యంలో అంగన్వాడి సిబ్బందికి, విద్యార్థులకు పలకలు, కంచం,గ్లాసు తదితర వస్తువులను అందించారు. వెజ్జు వెంకటేశ్వరరావు నాయుడు రెండవ వర్ధంతి సందర్భంగా ఆత్మబంధువులం సేవా సంఘం అధ్యక్షుడు వెజ్జు దుర్గాప్రసాద్, వెజ్జు సాయి కృష్ణ ఆధ్వర్యంలో గురువారం ముంజలూరు పరిసర 18 గ్రామాలకు చెందిన 225 మంది అంగన్వాడీ విద్యార్థులకు స్టీల్ కంచం, గ్లాస్,దుప్పటి,పలకలు బహూకరించారు. అదే క్రమంలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు చీర, దుప్పటి, కంచం, గ్లాసు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐటీడీఏ పీఓ కె.రాములు నాయక్ మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతానికి చెందిన అంగన్వాడి విద్యార్థులకు, సిబ్బందికి ఆత్మబంధువుల సేవా సంఘం అందిస్తున్న సేవలు కొనియాడ తగినవి అన్నారు. గిరిజనులకు చేసే సేవ ఆ భగవంతునికి చేసే సేవ లాంటిదని చెప్పారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఈ.తులసి మాట్లాడుతూ తమ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ సిబ్బందికి, విద్యార్థులకు ఆత్మబంధువులం సేవా సంఘం అందించిన వితరణ అమూల్యమైనది అన్నారు. సీనియర్ న్యాయవాది ఉద్దండం యేసు బాబు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు, విద్యార్థులకు ఆత్మబంధువులం సేవా సంఘం వివిధ సందర్భాలలో అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఆదివాసి కొండరెడ్డి పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



ఏలూరు పార్లమెంట్ సభ్యుడు పుట్టా మహేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలను పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సింగన్న పల్లెలోనే తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో ట్రై కార్ చైర్మన్ బలగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ జన్మదిన సందర్భంగా అభిమానుల మధ్య కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి నందు రోగులకు పాలు, పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్%ద% మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, గద్దె అబ్బులు, ఆలపాటి ఫణి కిషోర్, మొడియం సింగరాజు, మన్నెల్లి బాలు, చిలకమూడి సుధాకర్,మాటూరి ముసలయ్య, పటాన్ రసూల్ ఖాన్, మానికిల శ్రీను, సుంకర వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు

## కువైట్‌లో కాకినాడ మహిళపై దారుణం..

**యాసిడ్ పోసి, పిచ్చాసుపత్రిలో చేర్చిన యజమానులు**


**రెండు నెలల క్రితం కువైట్ వెళ్లిన కాకాడ లక్ష్మి**

**వేతనంగా 150 దీనార్లకు బదులు 100 దీనార్లు ఇచ్చిన యజమానులు**

**ప్రశ్నించినందుకు యాసిడ్ పోసి పిచ్చాసుపత్రిలో చేర్చిన వైనం**

**లక్ష్మిని వెనక్కి తీసుకురావాలని కోరుతున్న కుటుంబ సభ్యులు**


ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



భర్త మరణించడంతో జీవనోపాధి కోసం కువైట్ వెళ్లిన ఓ మహిళ యజమానుల చేతిలో యాసిడ్ దాడికి గురైంది సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కువైట్ ఆసుపత్రి సిబ్బంది ఫోన్ ద్వారా బాధిత కుటుంబానికి సమాచారం ఇవ్వడంతో విషయం వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం పొన్నాడ గ్రామానికి చెందిన కాకాడ లక్ష్మి భర్త మృతి చెందాడు. దీంతో పొట్ట కూటి కోసం కువైట్ వెళ్లాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో రెండు నెలల క్రితం వైఎస్సార్ జిల్లాకు చెందిన ఒక ఏజెంట్ ద్వారా కువైట్ వెళ్లింది. అక్కడ ఓ ఇంట్లో పనిచేస్తే 150 దీనార్లను వేతనంగా ఇస్తారని ఒప్పందం కుదిరింది. అయితే, ఉద్యోగంలో చేరిన తర్వాత 100 దీనార్లు మాత్రమే ఇవ్వడంతో యజమానులను లక్ష్మి ప్రశ్నించింది. దీంతో వారు కోపంతో లక్ష్మిపై యాసిడ్ పోసి, పిచ్చాసుపత్రిలో చేర్పించారు. పది రోజుల క్రితం ఈ ఘటన జరిగింది. బాధితురాలు కోలుకున్న తర్వాత జరిగిన విషయాన్ని ఆసుపత్రి సిబ్బందికి చెప్పింది. దీంతో వారు ఆమెతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయించారు. అలాగే, కుటుంబ సభ్యులకు కూడా సమాచారం ఇచ్చారు. కాగా, లక్ష్మి పాస్‌పోర్టు యజమానుల వద్ద ఉండిపోవడంతో, తమపై పెట్టిన కేసును వెనక్కి తీసుకుంటేనే దానిని తిరిగి ఇస్తామని వేధిస్తున్నట్టు లక్ష్మి తెలిపింది. దీంతో ఏం చేయాలో తెలియక ఆసుపత్రిలోనే మగ్గిపోతోంది. లక్ష్మిని కువైట్‌కు పంపిన ఏజెంట్‌ను సంప్రదిస్తే డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి లక్ష్మిని ఆదుకోవాలని కోరుతున్నారు.

## వైభవంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరాముని గరుడసేవ

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు గురువారం రాత్రి 7 గంటలకు గరుడ వాహనంపై శ్రీ సీతారామలక్ష్మణులు భక్తులకు అభయమిచ్చారు. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. గరుత్మంతుడు శ్రీమహావిష్ణువుకు నిత్యవాహనం. దాసుడుగా, సఖుడుగా, విసనకఱ్ఱగా, చాందినిగా, ఆసనంగా, ఆవాసంగా, వాహనంగా ధ్వజంగా అనేక విధాల సేవలందిస్తున్న నిత్యసూరులలో అగ్రగణ్యుడైన వైనతేయుడు కోదండరామస్వామిని వహించి కదిలే తీరు సందర్శనీయమైనది. 108 దివ్య దేశాలలోనూ గరుడ సేవ విశిష్టమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ శ్రీ నటేష్ బాబు, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఫేజ్ 1B లో ముంపుకు గురి అవుతున్న 32 గ్రామాల నిర్వాసితులతో సమావేశమైన ఐటిడిఎ పీఓ

ప్రజాభూమి,వి.ఆర్.పురం.



చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ ఫేజ్ 1B లో ముంపుకు గురి అవుతున్న 32 గ్రామాల యొక్క ప్రజా ప్రతినిధులు, పీసా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో ఐటిడిఏ చింతూరు వారి కార్యాలయంలో గ్రామాల వారిగా గురువారం సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామము వారితో భూమి కి భూమి మరియు అర్ ఆర్ కాలనీలకు భూమి ఎక్కడ కావాలో పులంకుషంగా చర్చించారు. అదే విధంగా అర్ & ఆర్ కాలనీలకు వెళ్ళిన తర్వాత వాళ్ళ జీవనోపాధికి కావలసిన వ్యవసాయ రాయితీలు, పనిముట్లు, స్వయం ఉపాధికి కావాల్సిన లోన్లు గురించి, 18 సంవత్సరాలు దాటిన యువతి యువకుల కు ఎటువంటి నైపుణ్య శిక్షణ అవసరమో అడిగి తెలుసుకున్నారు. త్వరలో మిగిలిన గ్రామాల కూడా ఆర్ & ఆర్ గ్రామసభలు ఏప్రిల్ 20 తర్వాత నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. అదేవిధంగా మొదటి గ్రామ సభ జరిగిన గ్రామాల యొక్క అభ్యంతరాలు వెరిఫికేషన్ జరుగుతుంది అని, అదే విధంగా డ్రాఫ్ట్ అర్ & ఆర్ కు సంబంధించిన నిర్వాసితులు తప్పనిసరిగా ఫిజికల్ ప్రూఫ్స్ పంచాయతీ సెక్రటరీలకు అందించాలని కోరిన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, తహసీల్దార్ లు మరియు ఎంపీడీవో లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రబి సీజన్లో కనీస మద్దతు ధర అందేలా చర్యలు జేసీ పి.ధాత్రి రెడ్డి

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి.



2024-25 రబీ సీజనులో పంట ఉత్పత్తులకు ప్రభుత్వం చే నిర్ణయించిన కనీస మద్దతు ధర అందేలా జిల్లా వ్యాప్తముగా తగు ఏర్పాట్లు చేయుట జరిగిందనీ, పప్పు ధాన్యాల కొనుగోలుకు సైతం ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా ఆర్ఎస్ కే, సహకార సంఘాల సమన్వయంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడమైనదని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. దళారుల బెడద లేకుండా రైతులకు న్యాయం చేసేందుకు సదరు కొనుగోలు నకు బయోమెట్రిక్ తప్పనిసరిగా అమలు చేయబడుతోందని, సేకరించిన ఉత్పత్తులను సులభంగా ట్రాక్ చేయడానికి వీలుగా సంచులకు క్యూఆర్ కోడ్/ఆర్ఎఫ్ ఐడీ ట్యాగ్ కూడా వేస్తున్నారనీ తెలిపారు. జిల్లాలోని దెందులూరు ,పెదపాడు, ఏలూరు మండలాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 1,922 మెట్రిక్ టన్నుల పెసలను సేకరించాలనే లక్ష్యాన్ని నిర్ధారించగా, ఇప్పటికే సదరు లక్ష్యాన్ని అధిగమించి 2,095 మెట్రిక్ టన్నుల పెసలను కొనుగోలు చేయుట జరిగిందనీ, తద్వారా సేకరించిన పెసల విలువ రూ. 18,19,70,379/- లుగా తెలియజేశారు. అంతేకాకుండా ఇంకా దిగుబడులొస్తాయన్న క్షేత్ర స్థాయి నివేదికల ఆధారముగా పెసల కొనుగోలు లక్ష్యాన్ని పెంచవలసినదిగా కోరుతూ ప్రతిపాదనలు పంపగా సదరు లక్ష్యాన్ని 2,745 మెట్రిక్ టన్నులకు పెంచుతూ ప్రభుత్వము నుండి అనుమతి లభించిందని అన్నారు. అలాగే ఆర్ఎస్ కె ల ద్వారా రబీ ధాన్య సేకరణ జరుగు తీరుతెన్నులపై రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లావ్యాప్తముగా ఇప్పటికే గ్రామసభలు/అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. రైతులకు ధాన్య సేకరణలో ఏ విధమైన అసౌకర్యము కలగకుండా సరిపడా గన్నీసంచులు ఏర్పాటు చేయుటతోపాటు ధాన్యం కొనుగోలులో ఎటువంటి అవకతవకలు జరుగకుండా, జనరేట్ చేస్తున్న ప్రతీ ధాన్యం ట్రక్ షీట్ ను జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. రైతులకు ప్రయోజనం చేకూరేలా మండల, జిల్లాస్థాయి అధికారులంతా పరస్పర సమన్వయము తో వ్యవహరిస్తూ దళారులకు ధాన్యం అమ్మి మోసపోకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా మద్దతు ధరను పొంది ఆర్థికంగా బలపడేలా రైతులకు మరింత అవగాహన కల్పించాలన్నారు. రైతులు ధాన్యం కొనుగోలుకు సంబంధించిన మరింత సమాచారము/ఫిర్యాదుల నిమిత్తము జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ నెంబీ 08812-230448,7702003584,7569562076 మరియు 7569597910 లను సంప్రదించవచ్చునని తెలిపారు.

## పిఠాపురం జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ

**- మజ్జిగ చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన.**

**- సి ఎ. జి శ్రీనివాస్. కె.శంకర్రావు**

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం






కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గంలో పిఠాపురం మున్సిపల్ కార్యాలయం పక్కన మార్కెట్ సెంటర్లో పిఠాపురం జర్నలిస్ట్స్ అసోసియేషన్ (పిజెఏ) ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం పిఠాపురం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా పాత్రికేయులు భారీ ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్, పిఠాపురం జర్నలిస్ట్స్ అసోసియేషన్ (పిజెఏ) గౌరవాధ్యక్షుడు కొండేపూడి శంకర్రావులు విచ్చేసి రిబ్బన్ కటింగ్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై తమ కలంతో గళాన్ని వినిపించే పాత్రికేయులు ఇలా సామాజిక సాంఘిక కార్యక్రమాలు చేయడం అభినందనీయమని మండే వేసవితాపానికి ప్రజలకు కాస్త ఉపశమనం కలిగించేలా పాత్రికేయులు ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం సంతోషదాయకమని తెలిపారు. కొండేపూడి శంకర్రావు మాట్లాడుతూ జీతభత్యాలు లేని పాత్రికేయులు తమ సొంత ఖర్చులతో ఇలాంటి సామాజిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమని జర్నలిస్టులు చేస్తున్న ఈ కార్యక్రమం ఒక సామాజిక సేవ కర్తగా తనకు ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. పిఠాపురం జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాయుడు శీనుబాబు ఈ అసోసియేషన్ తరపున ప్రతివారం నియోజకవర్గంలోని 3 మండలాల్లో ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని సంకల్పం చేశామన్నారు. ఇందుకు సహకరిస్తున్న పిఠాపురం జర్నలిస్ట్స్ అసోసియేషన్ పాత్రికేయ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం జర్నలిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు సెక్రెటరీ వేగా న్యూస్ ఛైర్మన్ శ్యాంప్రసాద్, ట్రెజరర్ ఆర్.కె.టివి రామకృష్ణ, మెంబర్స్ సింహగర్జన పత్రికా సంపాదకుడు సునీల్ కుమార్ యాండ్ర, ఆంధ్రరేఖ బ్యూరో దడాల సత్తిబాబు, సీనియర్ జర్నలిస్ట్ దాకే సింహాచలం, మైటివి రిపోర్టర్ ఏ.లక్ష్మణ్, మనవార్త రిపోర్టర్ కిషోర్, ఆంధ్రరేఖ రిపోర్టర్ రమేష్, గళం రిపోర్టర్ డి.సతీష్, వెలుగు రిపోర్టర్ సోమేశ్వరరావు, ఆజాద్ రిపోర్టర్ పి.జనార్ధన్, ఆర్టీఐ రిపోర్టర్ కామేశ్వరరావు (దొరబాబు), భారత్ రిపోర్టర్ సాగర్, నేటిబ్రహ్మాస్త్రం రిపోర్టర్ బాలెం నూకరాజు, ఆంధ్రన్యూస్ రిపోర్టర్ కరుణ్ రాజు, రిపోర్టర్ వై.అనిల్, క్యాండిల్ మీడియా రిపోర్టర్ సూర్యం, జి.ఎస్.బి.వార్త రిపోర్టర్ చిన్నా, 5ప్లస్ మీడియా రిపోర్టర్ కె.శ్రీనివాస్, ఎన్.డి.ఎల్ న్యూస్ రిపోర్టర్ ఎన్.కృష్ణ, వై.యస్.ఎం.రిపోర్టర్ జొన్నాడ లోవరాజు, స్టేట్ రిపోర్టర్ ఫణి తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

## పవన్ ఆశయాలకు తూట్లు- సిమెంట్ రోడ్డు ధ్వంసం: కేసునమోదు తాత్సారం జరుగుతున్న సమస్య.

### శీల గ్రామంలో రహదారి ధ్వంసంపై సర్వత్ర విమర్శలు.









ప్రజాభూమి, కాజులూరు.

రాష్ట్రవ్యాప్తంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రహదారులు ఒక ఉద్యమంలా కొనసాగుతున్న తరుణంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు తూట్లు పొడుస్తూ ఆనిర్మాణాలకు పలుచోట్ల అపశృతులు చోటు చేసుకుంటున్నాయి. ఈ తరహాలో కాకినాడ జిల్లా కాజులూరు మండల శీల గ్రామంలో ఒక రహదారి నిర్మాణంలో స్థానికులు విచక్షణ రహితంగా రహదారి తోపాటు ,నిదులు వినియోగ సమాచారం తెలిపే సిమెంటు దిమ్మ ను సైతం ద్వసం చేయడం గ్రామంలో చర్చనీయాంసంగా మారిండి. దీంతో విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కోమలి వెంకటరమణ , కార్యదర్శి బి హేమ దేవి, కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీడీవో సంబంధిత శాఖాధికారులకు అధికారులకు విషయం తెలియజేయగా సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.అయితే ఇక్కడ రహదారి ద్వంసం చేసిన నిందితులు మాస్థలంలో రహదారి నిర్మాణం చేపట్టడంతో తీసివేశామని సమర్థించుకోవడంతో సమస్య జటిలమైయింది . కాగా రహదారి నిర్మించి సుమారు మూడు నెలల తర్వాత గ్రామంలో ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం గమనర్హం .దీంతో గొల్లపాలెంపోలిస్టేషన్లో సైతం పిర్యాదు చేశారు. ఇక్కడ గ్రామ కంఠంలో వేసిన రహదారిని ఏ విధమైన హక్కు లేకుండా విచక్షణ రహదారిగా రహితంగా రోడ్డు, దిమ్మ ను సైతం ద్వసం చేయడం, ఈ విషయంలో సమస్య పరిష్కారం కాకుండా అధికారులు తాత్సారం చేయడంపై గ్రామంలో ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రభుత్వ ధనాన్ని వెచ్చించి రహదారి నిర్మిస్తే దాన్ని పాడు చేయటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. రహదారి ద్వంసం చేసిన చేసిన వ్యక్తికి ఏ విధమైన డాక్యుమెంట్స్ లేకపోవడం మరో కోసమెరుపు.

రహదారి దాంసం చేసిన వారిపై కేసు పెట్టాం ఎంపీడీవో రాంబాబు. శీల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మాణం చేపట్టిన రోడ్డుతో పాటు సమాచారం తెలిపే దిమ్మను ద్వసం చేసిన వారిపై కేసు పెట్టమని కాజులూరు ఎంపీడీవో జె.రాంబాబు పేర్కొన్నారు. అలాగే ఈ విషయమే గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ ని సంప్రదించగా ఆయన సైతం శీల గ్రామం నుండి రహదారి ద్వంసంపై తమకు ఫిర్యాదు వచ్చిందని సమస్య గ్రామంలో పరిష్కరించేందుకు పెద్దలు స్థానిక సర్పంచి, నాయకులు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని తాను పరిశీలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## పొగాకు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న జి పి ఎఫ్ కంపెనీ

ప్రజాభూమి,వి.ఆర్.పురం.



చింతూరు, కూనవరం, విఆర్ పురం ఈ 3 మండలాల్లో లంక పొగాకు కొనుగోలు చేసే జి పి ఎఫ్ కంపెనీ వాళ్ళు పొగాకు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి అన్నారు. స్థానిక రేఖపల్లి వద్ద లంక పొగాకు కొనుగోలు చేస్తున్న ప్రదేశాన్ని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి గురువారం సందర్శించారు. పొగాకు రైతులను జి పి ఎఫ్ కంపెనీ వారు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, రైతులు వారి సమస్యలను నాయకులకు చెప్పుకున్నారు. ఈ 3 మండలాల్లో జి పి ఎఫ్ కంపెనీ వాళ్ళు పొగాకు కేజీ 183 రూపాయలు చొప్పున లింకు కోత కోసినదా నికి ఇస్తాము అని చెప్పారు. కోత కోసి పాసింగ్ టైమ్ వచ్చేసరికి మోడు విరిసిన పొగాకు నే తీసుకుంటాం అని రైతులను ఇబ్బంది పెడుతున్నారని రైతులు వాపోయారు. తరువాత ఆ పొగాకు నీ సకాలం లో పాసింగ్ చెయ్యకపోవడం వల్ల దాచుకోవడానికి స్థలం లేక రోడ్ పైనే ఉంచాల్సిన పరిస్థితి దాపురించింది అని రైతులు లబోదిబోమంటున్నారు. కొనుగోలు కూడా పక్షపాత ధోరణిలో వారికి నచ్చిన రైతులు వద్ద కొనుగోలు చేశారని, ఈ విషయాలన్ని వారు పడే సాధక బాధలు ఎంఎల్ఏ కు తెలియజేయాలని రైతులు కోరారు. అంతర్జాతీయ మార్కెట్లో భారతీయ పొగాకు కి మంచి డిమాండ్ ఉన్న కారణంగా ప్రభుత్వం వారు దీని మీద దృష్టి పెట్టి రాబోవు వ్యవసాయ కాలం లో మరిన్ని కంపెనీలు తీసుకు రావాలని గిరిజన, గిరిజనేతర రైతులు కోరారు. ఈ కార్యక్రమంలోజడ్పీటీసీ రంగారెడ్డి, బొర్రా నరసింహ రావు, బొర్రా నరేశ్, ముత్యాల సిద్ధు, ముత్యాల శేఖర్ , రేవు సింహాచలం, రైతులు కాపరపు ఉమ, కోట్ల అప్పారావు, కుంజ కన్నయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెంలో కిడ్నాప్ కలకలం

**శిరగం రమేష్.... తండ్రి ని అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసినట్లు సమాచారం......?**

ప్రజాభూమి రావులపాలెం



రావులపాలెం సమీపంలోని రావులపాడు లో శ్రీకృష్ణ లాడ్జి యజమాని, ప్రముఖ జ్యూస్ సెంటర్ నిర్వాహకుడు మరియు హోల్‌సేల్ పండ్ల వ్యాపారి. వ్యాపారంలో ఆర్థిక లావాదేవులతో కారణంగా కిడ్నాప్ చేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రావులపాలెం గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి నగర్ ఐదో వీధిలో బైక్ పై వెళుచుండగా దుండగులు బైక్ అడ్డుపెట్టి కార్లోకి లాగి కిడ్నాప్ చేసినట్లు విశ్వాసినియ సమాచారం ద్వారా తెలిసింది. దీనిపై పోలీసులు విస్తృత దర్యాప్తు చేస్తున్నారు.

## టిడిపి నాయకులు మధ్యన ఏలూరు ఎంపీ పుట్టినరోజు వేడుకలు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ పుట్టినరోజు సందర్భంగా జీలుగుమిల్లి మండల నాయకులు మధ్య కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు ఏలూరు జిల్లా టిడిపి రైతు ఉపాధ్యక్షులు ఉండవల్లి సోమ సుందరం తెలియజేసారు. ఎంపీ మహేష్ నిండు నూరేళ్ళు అయురారోగ్యలతో, జీవించాలని , జాతీయ రహదారుల మరమ్మత్తుల విషయంలో,అదేవిధంగా రైతుల పక్షపాతిగా పార్లమెంట్ లో తన వాణి వినిపించడమే కాకుండా,నిత్యం కేంద్ర మంత్రులను కలుస్తూ సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.ఎంపీగా తన పరిధిలోకి వచ్చే అన్ని నియోజకవర్గాలలో కుంటుపడిన సమస్యలను తెలుసుకొని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఎంపీ పుట్టా మహేష్ ఎంతో కష్టపడుతున్నారని, ఎంపీ గా ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టి ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడమే లక్ష్యంగా అన్ని శాఖలను సమన్వయం చేస్తూ అధికారులతో,ఎమ్మెల్యే లతో కలిసి ఐకమత్యంగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు .ఎంపీ పుట్టా మహేష్ సేవలను సోమ సుందరం కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు సాయి, మాజీ జెడ్పిటిసి రాజబాబు, బూతులేవుల నాయకులు, క్లస్టర్ ఇన్చార్జీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలను అందరూ ఉపయోగించుకోవాలి: డాక్టర్ సుమ

ప్రజా భూమి, కామవరపుకోట



ఆరోగ్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సుమ అన్నారు.ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకు వద్ద ప్రతి నెల ప్రభుత్వం వారు 104 వైద్య సేవలు క్యాంపు నిర్వహిస్తున్నామని ఏమన్నారు. ఈ క్యాంపుకు గ్రామంలో లోని అనారోగ్యంతో బాధపడుతున్న షుగర్, బిపి పేషెంట్లు, గర్భిణీ స్త్రీలు ఇతర వ్యాధులతో సమస్యలతో బాధపడుతున్న వారు ఈ యొక్క మెడికల్ క్యాంపుకు వచ్చి షుగర్ బీపీ టెస్ట్ లు చేయించుకుని సంబంధిత వ్యాధులకు మందులు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మందులు తీసుకున్న ప్రతి పేషెంట్ కూడా క్రమబద్ధంగా ఒక్కరోజు కూడా మందులు మానకుండా వేసుకుంటూ ఆరోగ్య ఆహార వ్యాయామాలు పాటిస్తూ ఉదయాన్నే వాకింగ్ చేస్తూ మంచి పౌష్టికాహారం తీసుకుంటూ ఉంటే ఎలాంటి వ్యాధులు కూడా దరి చేరవని డాక్టర్ సుమ అన్నారు. షుగర్ పేషెంట్లు గర్భిణీ స్త్రీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ యొక్క మెడికల్ క్యాంపులో గ్రామంలోని అనారోగ్యంతో బాధపడుతున్న అందరూ కూడా ప్రతి నెల వచ్చి మందులు తీసుకుంటున్నాం, మాకు ప్రైవేట్ హాస్పటల్ కి వెళ్లకుండానే 104 ద్వారా గవర్నమెంట్ గవర్నమెంట్ డాక్టర్ల ద్వారా ప్రభుత్వం మంచి మందులు ఇస్తుందని, మందులు వాడటం వలన మాకు ఉన్న వ్యాధులు బాగానే తగ్గుతున్నాయని గ్రామంలోని అనారోగ్యంతో ఉన్న పేషెంట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఏలూరు ఆర్టీసీ కొత్త బస్టాండ్ లో ఆకస్మిక తనిఖీ చేపట్టిన జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విజయవాడ జోన్ 2 జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు గురువారం ఏలూరు కొత్త బస్టాండ్ లోని ఆర్టీసీ డిపోను ఆకస్మిక తనిఖీ చేశారు. ఏలూరు డిపో గ్యారేజ్ నందు మెకానికల్ స్టాఫ్, మరియు ఔట్సోర్సింగ్ స్టాఫ్ ఎంతమంది పనిచేస్తున్నారు అనే వివరములు తెలుసుకొని గ్యారేజ్ నందు వాషింగ్ ప్లాంట్ మరియు మిగిలిన విభాగములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆర్టీసి కార్మిక సంఘ నాయకులతో మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని అప్పుడే ఆర్టీసీ సంస్థ అభివృద్ధి మరింత ముందుకు వెళుతుందని, మీకు కావాల్సిన అన్ని విషయాల్లో నా వంతు సహాయ సహకారాలు ఉంటుందని మనందరికీ ఈ సంస్థ మనుగడ ముఖ్యమని తెలియజేశారు. అదేవిధంగా ఆర్టీసీ ఆసుపత్రి సందర్శించి నిశితంగా ప్రతి విషయాన్ని పరిశీలించి కార్మికులకి అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వారికి అండగా నిలబడి మంచి వైద్యాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డిపో మేనేజర్ బి. వాణి, అసిస్టెంట్ మేనేజర్ జి.మురళి, ఎం.ఎఫ్. ఐ .ప్రేమ్ కుమార్,అన్ని కార్మిక సంఘాల నాయకులు, ఆర్ టి సి పి.ఆర్వో. నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## వేలేరుపాడులో ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ,వేలేరుపాడు



మండల కేంద్రమైన వేలేరుపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ కేక్ కట్ చేసి శ్రేణులకు పంచారు. ఇదేవిధంగా మేడిపల్లిలో గ్రామ అధ్యక్షులు చాపర్ల శ్రీనివాస్ నాయకత్వంలో ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అశోక్ మాట్లాడుతూ ఏలూరు ఎంపీగా మహేష్ కుమార్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని ,నిరుద్యోగులకు ఉద్యోగ భృతి కల్పించేందుకు అనేక కార్యచరణలో నిమగ్నమయ్యారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నోపా శ్రీరాములు, గొంది నాగేశ్వరరావు, కరటూరి రాధాకృష్ణ, కొమ్మన వెంకటేశ్వరరావు, కురిమల్లె సుధాకర్, సావిలి సుభాష్ చంద్రబోస్, కోటిపల్లి ముత్యాలరావు, కట్టం రాంబాబు, అమరవరం వెంకన్న మరియు అన్ని గ్రామాల అధ్యక్షులు ,కార్యవర్గం నాయకులు ,కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

## కుక్కునూరు వేలేరుపాడు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించండి.
### మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య వినతి.

ప్రజాభూమి,బుట్టాయిగూడెం.



వేలేరుపాడు, కుక్కునూరు మండలాలకు చెందిన పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఇల్లెందు మాజీ శాసనసభ్యుడు గుమ్మడి నరసయ్య కోరారు. మండలంలోని బుట్టాయగూడెంలో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ శిబిరం ప్రారంభోత్సవానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే నరసయ్య జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్ నివాసంలో కోట రామచంద్రపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కె.రాములు నాయక్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కునూరు,వేలేరుపాడు మండలాలలో పోలవరం నిర్వాసితుల అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన యువతకు నేటి వరకు వరకు కటాఫ్ తేదీ లేకుండా ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని అన్నారు. 45.72 కాంటూరు లో ఉన్న అన్ని గ్రామాలను 41. 15 లో తీసుకొని ప్యాకేజీ ఇవ్వాలని, నాన్ రెసిడెన్షియల్ పేరుతో తొలగించిన నిర్వాసితులను అర్హుల జాబితా లో చేర్చి ప్యాకేజి ఇవ్వాలని అన్నారు. త్వరితగతిన పెద్ద వాగు ప్రాజెక్టుకు తెగిన గండి మరమ్మత్తులు ప్రారంభించాలని, ప్రధానకుడి ఎడమ కాలువలు మరమ్మత్తులు చేయాలని, కోరారు. సమస్యలపై స్పందించిన పి ఓ రాములు నాయక్ ఈ సమస్యలను జిల్లా కలెక్టర్ కి, ప్రభుత్వానికి తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఏలూరు జిల్లాకమిటీ కార్యదర్శి ఎస్.కె.గౌస్,పార్టీ జిల్లా నాయకులు జి ప్రభాకర్, జాటోత్ కృష్ణ, కట్టాం వీరా స్వామి, పిఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు ఎస్కే మున్ని తదితరులు పాల్గొన్నారు..

## అట్టహాసంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

### టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు.

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి.

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులు, బాలింతలు, గర్భిణులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. శాంతినగర్ లోని ఎంపీ మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. టిడిపి ప్రొఫెషనల్ వింగ్ ఏలూరు



పార్లమెంట్ అధ్యక్షుడు ఆరేపల్లి శివ ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి సంబంధిత వ్యాధులతో బాధపడుతూ శిబిరానికి తరలివచ్చిన వారికి నేత్రవైద్య నిపుణులు పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం మాదేపల్లి లోని ప్రేమాలయంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. కూటమి నాయకులు షేక్ కరీముల్లా, నందిగం రవిచంద్ర (నాని) ఆధ్వర్యంలో కోటదిబ్బలో గల మూగ, చెవిటి ఆశ్రమంలో దివ్యాంగులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దిబోయిన శివప్రసాద్, పూజారి నిరంజన్, రెడ్డి నాగరాజు, నందిగం సీతారామ తిలక్ (బాబి), ఆర్ఎన్ఆర్ నాగేశ్వరావు, కాట్రు బాలకృష్ణ, త్రిపర్ణ రాజేష్, పి. సంధ్య, ఆలూరి రమేష్, శాఖమూడి మహేష్, షేక్ కరీముల్లా, అశోక్ గజపతిరాజు, మఠం బాలు, విశ్రాంత జడ్జి సీఈఓ కుమారస్వామి, ఎంపీ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపాలెంలో ఎంపీ పుట్టినరోజు వేడుకలు

ప్రజా భూమి, కామవరపుకోట

రామన్నపాలెంలో ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ పుట్టినరోజు వేడుకలను కామవరపుకోట మాజీ అధ్యక్షురాలు మద్దిపోటి నాగేశ్వరరావు శుభలక్ష్మి గృహం వద్ద, మాజీ ఏలూరు ఎంపీ%ు%మాజీ మంత్రివర్యులు మాగంటి వెంకటేశ్వర్రావు (బాబు )పద్మావతి దంపతులుచే తనకు పుత్ర సమానుడైనా ఏలూరు యువ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలును కేక్ కట్ చేసిన ఘనంగా నిర్వహించారు. ఏలూరు మాజీ ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు( బాబు) మాట్లాడుతూ మహేష్ కుమార్ ఇంత చిన్న వయసులోనే ఏలూరు అభివృద్ధికి పాటుపడటం తనకు ఆనందాన్ని కలగజేస్తుందని, వారు మున్ముందు ఏలూరు అభివృద్ధి కోసం ఎంతో కష్టపడి తనను మించి ఏలూరు పార్లమెంటు పరిధిలో అభివృద్ధిని చేయాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.ఈ ఈ కార్యక్రమంలో చింతలపూడి మాజీ ఏఎంసీ చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు, మాజీ జడ్పిటిసి ఘంటా సుధీర్ బాబు, ద్వారకా తిరుమల మాజీ జెడ్పిటిసి మగతడకల లక్ష్మీ రమణి కామవరపుకోట మాజీ ఉపసర్పంచ్ వెంకట సూర్యనారాయణ, నెక్కలపు గంగాధరరావు, సయ్యద్ చాన్ భాష,ఏలూరు హరిబాబు, రామన్నపాలెం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ జాలపర్తి రాంబాబు , మద్దిపోటీ నాగ లింగేశ్వర్రావు,



పాకాలపాటి ధర్మారావు, ఘంటా లక్ష్మి శ్రీనివాస్ క్లస్టర్ ఇంచార్జి 07 డాన్ బొబ్బిలి, చింతపల్లి నాగు, అబ్బూరి లక్ష్మీనారాయణ, దుర్గాప్రసాద్,లక్ష్మణ్,సూరం సుధీర్, ఇంకా బాబు క్యాంపు కార్యాలయ సిబ్బంది రాజు శివ మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు ఎంపీ మహేష్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

## మండల మహాసభ జయప్రదం చేయండి - సీపీఐ

ప్రజాభూమి, వేలేరుపాడు

ఈ నెల 30న మల్లారం గ్రామంలో నిర్వహించే సీపీఐ మండల మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వేలేరుపాడు సీపీఐ కార్యాలయంలో గురువారం మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేసి మండల మహాసభకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా చూడాలన్నారు. మండలంలోని గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ,వెంటనే వాటి పరిష్కారం కోసం అధికారులకు తెలియజేసి పరిష్కారం అయ్యేవరకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మంచినీటి ఎద్దడి




ఏర్పడిందని రహదారులు సక్రమంగా లేక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పోలవరం ముంపు సాకుతో ప్రభుత్వం ఏడు పంచాయతీలలో అభివృద్ధి కార్యక్రమాలు నిలిపి వేయటం వలన ప్రజల ఇబ్బందులు వర్ణాతీతం అన్నారు. గోదావరి వరదల సమయం ఆసన్నమవు తుందని వెంటనే ముంపు గ్రామాల్లో ముందస్తు



చర్యలు చేపట్టాలన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, మండల కార్యదర్శి బాడిశ రాము, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యర్రా మధు,కురిమెళ్ళ వెంకటేశ్వర్లు కరటం సీతామహాలక్ష్మి బంధం అర్జున్, ముత్యాలు, ప్రసాద్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## "దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చొరవతో తీరనున్న ప్రజల త్రాగునీటి కష్టాలు"

### ఆర్ ఎం సి నుంచి గోదావరి జలాల తరలింపుపై డి పి ఆర్ సిద్ధం - అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి

దెందులూరు నియోజకవర్గ పరిధిలోని దెందులూరు, పెదవేగి, పెదపాడు, ఏలూరు రూరల్ మండలాల పరిధిలోని పలు గ్రామాల ప్రజల త్రాగునీటి కష్టాలను తీర్చడానికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తీసుకుంటున్న ప్రత్యేక చొరవతో ప్రజల త్రాగునీటి కష్టాలు తీరబోతున్నాయి.కృష్ణ కెనాల్ కి టెయిల్ ఎండ్ లో ఉన్న దెందులూరు నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాల ప్రజలు ఎంతో అపరిశుభ్రంగా ఉన్న కృష్ణా కెనాల్ నీటినే త్రాగునీరుగా తాగవలసిన దుస్థితి ఉండడంతో నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు సురక్షితమైన గోదావరి త్రాగునీటి జలాలను అందిస్తామని ఎన్నికల ప్రచారవేళ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నియోజకవర్గ ప్రజలకు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో ఇటీవల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని గోదావరి సమావేశ మందిరంలో జరిగిన జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో సైతం దెందులూరు ఎమ్మెల్యే నియోజకవర్గంలోని 4 మండలాల ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి కష్టాలను సత్వరమే పరిష్కరించేలాగా, వారికి కొప్పాక వద్ద నుంచి పోలవరం రైట్ మెన్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను తరలించి సురక్షితమైన త్రాగునీరు అందించేలాగా అధికారులు చర్యలు చేపట్టాలని సమావేశంలో తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా గోదావరి జలాల తరలింపు పై ప్రత్యేక కార్యాచరణ



రూపొందిస్తామని ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వి సమావేశంలో ఎమ్మెల్యే కి తెలియజేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం పెదవేగి మండలం కొప్పాక వద్ద పోలవరం కుడి కాలువ నుంచి గోదావరి జలాలను కొప్పాక చెరువులో స్టోరేజ్ చేసి, రాపిడ్ సాండ్ ఫిల్టర్ విధానం ద్వారా వాటికి శుభ్రపరిచి తద్వారా ఆ నీటిని ఓహెచ్చిఆర్ విధానం ద్వారా దెందులూరు నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాలలో గల గ్రామాల ప్రజలకు అందిస్తూ వారి త్రాగునీటి కష్టాలను తీర్చడానికి రూపొందించబడిన డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) ను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గ్రామీణ నీటి సరఫరా అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. గోదావరి జిల్లాల ద్వారా ప్రజలకు త్రాగునీరు అందించడంపై %=ఔా% అధికారులకు దెందులూరు ఎమ్మెల్యే పలు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ పర్యవేక్షక ఇంజనీర్ త్రినాథ్ బాబు, డి ఇ రామారావు, ఎ ఇ లు వర్మ, శ్రీకాంత్, శ్రీనివాస్, సహా పలువురు కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు

## క్యాన్సర్ వ్యాధిపై ఆపోహలు తొలగాలి - అవగాహన పెరగాలి

### పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.

క్యాన్సర్ వ్యాధిపై ప్రజలలో ఉన్న ఆపోహాలు తొలగాలని, వ్యాధి నిర్ధారణ, నివారణపై పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆత్మ బంధువులం సేవా సంఘం (తాడేపల్లిగూడెం), గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ (హైదరాబాద్) సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షా శిబిరంను పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు, రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు, ఐటీడీఏ పీవో కె.రాములు నాయక్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు




మాట్లాడుతూ ఆత్మ బంధువులం సేవా సంఘం, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ లు ఏజెన్సీ ప్రాంతంలో అందిస్తున్న సేవలనుకొనియాడారు.క్యాన్సర్ ను ఎదుర్కొనేందుకు అనేకమైన చికిత్స పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. వాటికన్నా ముందు మనం మన అలవాట్లలో ఆరోగ్యకరమైన మార్పులు తీసుకోవాలన్నారు. డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి నుండి రక్షణకు ఏ విటమిన్ ఉన్న ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని, గదిలో ఎగ్జాస్ట్ ఫ్యాన్ వినియోగించడం, పొగాకుకు,సిగరెట్లకు మద్యపానానికి దూరంగా ఉండడంతో క్యాన్సర్ అనే మహమ్మారి నుంచి బయటపడవచ్చని అన్నారు. ఐటీడీఏ పీవో కె.రాములు నాయక్ క్యాన్సర్ వ్యాధి కారకాలైన లాస్ట్ ప్లాస్టిక్ వినియోగంపై ప్రతి ఒక్కరు నియంత్రణ పాటించాలని సూచించారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి నివారణకు మార్గాలను, చికిత్సను ప్రజలకు అందుబాటులోకి తెచ్చే దానికంటే ముందు వ్యాధికి కారకాలు అవుతున్న పొగాకు పంట కు ప్రోత్సాహం , మద్యం అమ్మకాలు, వినియోగం ప్లాస్టిక్ వినియోగం పై ప్రభుత్వాలు కఠిన నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి , కార్యదర్శి రవి , సంయుక్త కార్యదర్శి పాదం కృష్ణ, సీనియర్ న్యాయవాది ఉద్దండం యేసు బాబు, కళాశాల ప్రిన్సిపాల్ కుసుమ, పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో రాములోరి వసంతోత్సవ వేడుక

ప్రజాభూమి, వి.ఆర్.పురం

మండలంలోని రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీరామగిరి గ్రామంలో వెలసియున్న శ్రీ సుందర సీతారామ చంద్ర స్వామి వారి వసంతోత్సవ వేడుకలను గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయము నుండి స్వామివారిని పల్లకి పై తోడుకొని రాగా భాజా భజంత్రీలు మేల తాళాల నడుమ స్వామివారిని కళ్యాణ మండపం వద్దకు తోడుకొని వచ్చారు. అనంతరం కళ్యాణ మండపంలో స్వామివారికి వసంతోత్సవ వేడుకను అర్చకులు సౌమిత్రి పురుషోత్తమా చార్యులు



వేద మంత్రాల తో ని ర్వ వి ా ం చా ర ు . అనంతరం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఆలయ కమిటీ సభ్యులు పెందుర్తి సుదర్శన్ దంపతులు సర్పంచ్ పులి సంతోష్ కుమార్ ఉప సర్పంచ్ కే దుర్గారావు గ్రామస్తులు పెద్దలు ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ అధికారులు వాహన కారులు పాల్గొన్నారు.

# వివక్షతను నివారించడం పై అవగాహన

ప్రజా భూమి గండేపల్లి.




గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల మహిళా సాధికారత మరియు ఫిర్యాదు బృందం వారు మహిళల హక్కులు, సాధికారత మరియు కార్యాలయ వేధింపులు, వివక్షతను నివారించడం పై అవగాహన సెషన్ జరిపినట్లు కళాశాల ఛైర్మన్ డాక్టర్ పి కృష్ణారావు తెలిపారు. అందరికీ గౌరవప్రదమైన కార్యాలయాన్ని సృష్టించడం అనేది కేవలం ఒక విధానం కాదు అందరికీ గౌరవం, సమానత్వం, న్యాయం పట్ల నిబద్ధతనివ్వటమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ న్యాయవాది ఎన్ సునీత విచ్చేశారు. సభని ఉద్దేశిస్తూ మహిళలకు సాధికారత కల్పించడం అంటే మానవాళికి సాధికారత కల్పించడం – మహిళలు ఎదిగినప్పుడు, సమాజం అభివృద్ధి చెంది మరియు ప్రపంచం ముందుకు సాగినట్లని వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ డైరెక్టర్ ఎం వి హరనాధ బాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్, కె సత్య నారాయణ,జి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు పంపిణీఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజాభూమి గండేపల్లి.



గండేపల్లి మండలం జడ్ రాగం పేట కు చెందిన బొడ్డు వెంకట శ్రీనివాస్ కు కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కు 7 లక్షల 83 వేల 346 రూపాయల చెక్కును గురువారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యానికి ఆర్థికస్తోమత లేని బాధితులు సాయం కోసం అర్థించగా ముఖ్యమంత్రికి సిఫార్సులు పంపించగా వారికి ముఖ్యమంత్రి సహాయనిధి సాయం మంజూరైంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుల చిట్టిబాబు, కందుల కొండయ్య చౌదరి (బాబ్జి), తదితరులు పాల్గొన్నారు.

# మాల మాస్టిన్ విన్యాసాలకు కంబాల 40,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం

ప్రజాభూమి గోకవరం :



అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని నిర్వహించే మాల మాస్టిన్ విన్యాస కార్యక్రమాలకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు 40,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. ఈ నెల 14 తేదీన అంబేద్కర్ జయంతి పుష్కరించుకొని, 15వ తేదీన గోకవరం గ్రామంలో మాల మాస్టిన్ విన్యాసాలు ఘనంగా నిర్వహించనున్నారు. ప్రతి ఏటా కూడా సాంప్రదాయంగా ఈ విన్యాసాలను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా దళిత పెద్దలు, రాజకీయ నాయకులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా గ్రామ పెద్దలను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నారు. గ్రామ దళితులు గురువారం కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి ఆయనను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి రామసేన తరుపున 40,000 వేలు రూపాయల ఆర్థిక సహాయాన్ని దళితులకు కంబాల శ్రీనివాసరావు తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు దాసరి ధర్మ రాజు, బత్తుల నానాజీ, వరసాల ప్రసాద్, దళితులు విజ్జురాజు, మురళి, మచ్చ మోహన్, అంబటి ప్రసన్న, మందపాటి సతీష్, కందికట్ల మూర్తి, వీరబాబు, వెంకన్న, అభిరామ్ తదితరులు. పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసిన రాజపూడి ప్రైమరీ హెల్త్ సెంటర్ డిడిఓ డాక్టర్ నాట్రంపూజ

ప్రజా భూమి జగ్గంపేట




జగ్గంపేట మండలం రాజపూడి ప్రైమరీ హెల్త్ సెంటర్ డిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ నాట్రం పూజ జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా పూజ మాట్లాడుతూ పూర్వం రాజపూడి పీహెచ్సీకి డిడిఓ గా పనిచేస్తున్న శ్రీరామ్ కాకినాడ బదిలీపై వెళ్లడంతో డిడిఓగా బాధ్యత లు స్వీకరించానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వంగా కలిసేందుకు ఈరోజు వచ్చానని తెలియజేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మంచి వైద్యం అందించాలని డాక్టర్ పూజను కోరారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ ఎన్ లక్ష్మీకాంతం, ఎం పి హెచ్ ఓ ఉమామహేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండిఓ నాతి బుజ్జి ని అభినందించిన కలెక్టర్ షాన్ మోహన్.

ప్రజాభూమి గండేపల్లి.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కాకినాడ జిల్లా గండేపల్లి మండలం 2024– 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అతి ముఖ్యమైన 12 రకాల పారామీటర్స్ లలో జిల్లాలో రెండో స్థానం సాధించినందుకు కాకినాడ జిల్లా కలెక్టర్ తగిలి షాన్ మొహలి నిర్వహించిన సమీక్ష సమావేశంలో మండల అభివృద్ధి అధికారిని నాతి బుజ్జి ని ఏపీవో గంగాభవాని లను అభినందించి మెమొంటో లు అందించారు. మండలంలో వేతనదారుల ప్రతి కుటుంబానికి సరాసరి పని కల్పనలో 62. 16% పని దినాలు కల్పించడంలో జిల్లాలో మొదటి స్థానం, మండలంలోని వేతనదారులకు 4 లక్షల 93 వేల పని దినాలు కల్పించుట జరిగినది. జిల్లాలో రెండో స్థానం మండలంలోని 986 కుటుంబాలకు వంద రోజులు పని పూర్తి చేయుట అదేవిధంగా వికలాంగు వేతన దారులకు 1, 40, 691 పని దినాలు కల్పించుట జిల్లాలో రెండో స్థానం. వేతనాలకు రూపంలో మొత్తం 11. 64 కోట్లు ఖర్చు చేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో ద్వామాపిడి కడప వెంకటలక్ష్మి వివిధ మండలాల ఎంపీడీవోలు ఏపీవోలు పాల్గొన్నారు.




# సింగరం పాలెం లో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శంకుస్థాపన

ప్రజాభూమి గండేపల్లి .





గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామంలో 3 కోట్ల 29 లక్షలతో 33/11 కె వి విద్యుత్ ఉపకేంద్రం నూతన సబ్ స్టేషన్ కు గురువారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహన రావు తన తండ్రి పోతుల వీర్రాజు జ్ఞాపకార్థం ఈ సబ్ స్టేషన్ నిర్మాణానికి కావలసిన స్థలాన్ని 40 సెంట్లు ప్రభుత్వానికి అందించారు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ సింగరంపాలెం గ్రామానికి 5 కోట్ల రూపాయల నిధులతో ఇచ్చారని అందులో 1కోటి 30 లక్షల రూపాయలతో గండేపల్లి సింగరంపాలెం తారు రోడ్డు వేయడం జరిగిందని,3 కోట్ల 29 లక్షల రూపాయలతో విద్యుత్ సబ్ స్టేషన్, గ్రామంలో సిమెంట్ రోడ్ల నిధులు అందించినందుకు ఎమ్మెల్యే నెహ్రూకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. ముఖ్యంగా సింగరంపాలెం, రామయ్య పాలెం, ఎన్ టి రాజాపురం గ్రామాల్లో లో వోల్టేజ్ సమస్యతో ప్రజలు రైతులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు తెలపడంతో ఆయన వెంటనే విద్యుత్ అధికారులతో మాట్లాడి ప్రభుత్వానికి నివేదిక పంపించి వెంటనే శాంక్షన్ రప్పించడం జరిగిందన్నారు. మా తండ్రి పేరిట 40 సెంట్లు స్థలాన్ని ఇచ్చి సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించామని పోతుల మోహన్ రావు అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గండేపల్లి మండలంలో మొత్తం ఏడు సబ్ స్టేషన్ లు ఉండగా తెలుగుదేశం ప్రభుత్వం ఆరు సబ్ స్టేషన్ లు నిర్మించింది అని అన్నారు. దీనివల్ల సింగరంపాలెం, రామయ్య పాలెం ఎన్టి రాజా పురం గ్రామాలకు చెందిన దాదాపు మూడు ఫీడర్ల లో ఉన్న 400 బోర్లకు సమృద్ధిగా కరెంటు అందుతుందన్నారు. ఇళ్లకు లో వోల్టేజ్ సమస్య తీరుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరు సోలార్ విద్యుత్తు ఉపయోగించ ుకోవాలని దీని కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో కూడిన సోలార్ విద్యుత్ కలెక్షన్లు ప్రతి ఇంటికి అందిస్తుందని ఎస్సీలకు పూర్తి ఉచితంగాను, బీసీలకు 80 శాతం, ఓసీలకు 50 శాతం సబ్సిడీ ద్వారాను ఈ సోలార్ విద్యుత్తును అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. బ్యాంకు రుణం ద్వారా సోలార్ విద్యుత్తు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర,ఎస్వీఎస్ అప్పలరాజు,పోతుల మోహనరావు,కోర్పు సాయి తేజ, అడబాల భాస్కర రావు,కొత్త కొండబాబు, కుంచే రాజా,కందుల చిట్టిబాబు,ఎంపీపీ చలగల్ల దొరబాబు, అవసరాల సుబ్రహ్మణ్యం, బొల్లం రెడ్డి రామకృష్ణ, పాలకుర్తి ఆదినారాయణ, యర్రం శెట్టి బాబ్జి విద్యుత్ ఎస్ఈ గొర్ల ప్రసాద్, ఈఈ జగ్గంపేట బలబద్రపు వీరభద్రరావు, డిఈఈ కే మలాకి, డిఈఈ కన్స్ట్రక్షన్ బి జ్యోతి, గండేపల్లి ఏఈ ఎస్ కిరణ్ కుమార్,ఏఈ కన్స్ట్రక్షన్ పి మోహన్ అధిక సంఖ్యలో కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఎండలాల్లో ప్రజల దాహార్తిని తీరుస్తున్న ఏలేశ్వరం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం

**ప్రతీ సంత రోజైన గురువారం మజ్జిగ పంపిణీ చేస్తున్నాం. సంఘ అధ్యక్షులు డాక్టర్ ఎస్. విజయ బాబు..**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం పట్టణం లోని ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఏలేశ్వరం కోపరేటివ్ సొసైటీ చెప్పు ఈ ఓ జ్యోతుల నాగ సత్య శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షులు ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.విజయబాబు మాట్లాడుతూ గత నాలుగు గురువారల నుంచి వేసవి తాపం పెరగడంతో దాహార్తి తీర్చేందుకు ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘ సభ్యులు సహకారంతో చేపట్టడం జరిగిందన్నారు. అంతేకాక రోడ్లుకు ఇరువైపులా మొక్కలను నాటడం కూడా జరిగిందన్నారు. ఏలేశ్వరం పట్టణం లో ప్లాస్టిక్ కవర్లను నిషేధించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించ వచ్చని డాక్టర్ విజయ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘము ముఖ్య కార్యదర్శి గోళ్ల నాగేశ్వరరావు సభ్యులు తాళ్లూరు గొల్లజీరావు,వరుపుల చిట్టిబాబు,కె.సత్యనారాయణ,కోరాడ నారాయణరావు,రౌతు సహదేవుడు,దువ్వ సూరిబాబు, చిదంబరం,సిరి కృష్ణ,తిరగటి సత్యనారాయణ,పబ్లిక్ స్కూల్ కారస్పాండెంట్ డి. వి. వి. సత్యనారాయణ పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని హెూమం

**రామచంద్రపురం గ్రామంలో లక్ష్మీ గణపతి, చండీ హెూమం నిర్వహించిన తుమ్మలపల్లి రమేష్**

ప్రజా భూమి కిర్లంపూడి



కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో తుమ్మలపల్లి రమేష్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని గురువారం హెూమం నిర్వహించారు. సింగపు ర్ లో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో అక్కడ చదువుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ కు గాయాలైన విషయం చాలా బాధాకరం. సింగపూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని మొన్న పెద్దాపురం మైడమ్మా తల్లిని, నిన్న కాండ్రకోట శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ వారిని దర్శించి ప్రత్యేకమైన పూజలు నిర్వాహించి, ఈరోజు తుమ్మలపల్లి రమేష్ గారు స్వగ్రామమైన రామచంద్రపురం గ్రామంలో రాజరాజేశ్వరీ సమేత చంద్రమౌళేశ్వర స్వామి ఆలయంలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మరియు రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి శేఖర్ శ్రీ లక్ష్మీ గణపతి, చండీ హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ కి అగ్నిప్రమాదంలో గాయాలడం చాలా బాధాకరమైన విషయం అని, మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని గత మూడు రోజుల నుంచి పలు ఆలయాలు సందర్శించి పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్, జనకుల గోత్రం తో అర్చన చేయించి,ఈ రోజు రామచంద్రపురం గ్రామంలో హెూమాలు నిర్వహించామని, మార్క్ శంకర్ త్వరలోనే కోలుకుంటారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణ శేఖర్, మాదారపు వీరబాబు,కాయల మణికంఠ,వెంకన్న, ధత్త, అడబాల వీరబాబు, శ్రీను,రాజు ఇతరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనికి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జెడ్ రాగం పేటకు చెందిన బొడ్డు వెంకట శ్రీనివాస్ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కు 7 లక్షల 83 వేల 346 రూపాయలు చెక్కును అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

ప్రజా భూమి జగ్గంపేట





స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో పలువురికి సిఎం సహాయనిధి చెక్కులను అందజేసిన జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ. గండేపల్లి మండలం జడ్రాగంపేటకు చెందిన బొడ్డు వెంకట శ్రీనివాస్ కు కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కు 7,83,346 రూపాయలు చెక్కును కిర్లంపూడి మండలం తామరాడకు చెందిన పంచాది కొండలరావుకు లక్ష రూపాయలు చెక్కును జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి మద బోయిన వరలక్ష్మికి108601, గిడి యాల రాజారావుకు 48000 చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే నెహ్రూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అ నా రో గ్య ం తో బాధపడుతూ, వైద్యానికి ఆర్థికస్తోమత లేని బాధితులు సాయం కోసం అర్థించగా ముఖ్యమంత్రికి సిఫార్సులు పంపించగా వారికి ముఖ్యమంత్రి సహాయనిధి సాయం మంజూరైంది అని గురువారం ఆ చెక్కులను అందజేశామన్నారు. ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కందుల చిట్టిబాబు, అనుకూల శ్రీకాంత్, కందుల కొండయ్య చౌదరి (బాబ్జి) ఉండవల్లి వరప్రసాద్, సుంకర సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# కను విందు చేసిన ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం






ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలేశ్వరం నందు కళాశాల 16 వ వార్షిక దినోత్సవాన్ని ప్రిన్సిపల్ డా. డి సునీత, అధ్యక్షతన ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది డా. యస్ శోభారాణి, రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ కాలేజియేట ఎడ్యుకేషన్, రాజమహేంద్రవారం గౌరవ అతిదిగా డా. యస్ విజయ బాబు , డైరెక్టర్ ఆఫ్ విజయ ఫౌండేషన్, ఏలేశ్వరం వారు హాజరయ్యారు కళాశాల ప్రిన్సిపల్ డా. డి సునీత కళాశాల యొక్క 2024–2025 విద్యా సంవత్సర వార్షిక అభివృద్దిని తెలియజేస్తూ కళాశాల దినదిన అభివృద్దిలో ముందుకు సాగుతుందని, విద్యార్దులు ఇదే క్రమశిక్షణతో ముందుకు సాగితే రాబోయే రోజుల్లో ఇంకా అభివృద్ధి పదం లో సాగుతామని తెలియజేస్తూ కళాశాల నుంచి తృతీయ సంవత్సరం పూర్తి చేసుకొని వెల్లె విద్యార్దులకు ఉండే అవకాశాల గూర్చి విపులంగా తెలియజేస్తు, ఉన్నత శిఖరాలు అదిరోహించినప్పుడు మీకు, మాకు మీ తల్లిదండ్రులకు కలిగే ఆనందానికి అవదులు ఉండవని అన్నారు . ముఖ్య అతిది డా. యస్ శోభారాణి, రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ కాలేజియేట ఎడ్యుకేషన్, రాజమహేంద్రవారం మాట్లాడుతూ విద్యార్దుల నిరాశ ,నిస్పృహ నుండి బయటకు రావాలని, శ్రమిస్తే విజయం తనంతట తానే వరిస్తుందని, పెద్దలను గౌరవిస్తూ ముందుకు సాగాలని విద్యార్దులకు ఆశీర్వదించారు. అతిదిగా డా. యస్ విజయ బాబు , డైరెక్టర్ ఆఫ్ విజయ ఫౌండేషన్, ఏలేశ్వరం వారు మాట్లాడుతూ అపజయాలు కూడా మనల్ని చాలా గుణపాటాలు నేర్పుతాయని, తృతీయ సంవత్సరం పూర్తి చేసుకొని వెల్లె విద్యార్దులు సమాజంలో ఒక మంచి పౌరులుగా మెలగాలని తోటివారికి సాయపడాలని గొప్ప స్థానాలు అదిరోహించాలని కోరారు. తరువాత విద్యలో , ఆటలలో ప్రతిభ కనబరిచే విద్యార్దులకు అతిదుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

తరువాత విద్యార్దులు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉల్లాసంగా పాల్గొని వారి ప్రతిభ పాటవాలను చాటి చెప్పారు. ఈ కార్యక్రమలో వైస్ ప్రిన్సిపల్ కె వేంకటేశ్వర రావు ,యన్ యస్ యస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ అధ్యాపకులు వి రామ రావు , కె సురేష్ , డాయ స్ కె మదీనా, డా శివ ప్రసాద్ , శ్రీలక్ష్మి , యం వీరభద్ర రావు, డా. బంగార్రాజు, పుష్ప , కుమారి మేరీ రోజలిన , రాజేష్ , సతీశ్ అధ్యాపకేతర సిబ్బంది అదిక సంఖ్యలో విద్యార్దులు పాల్గొన్నారు.

ప్రజాభూమి రాజమహేంద్రవరం,

# కోన సీమ రైల్వే ప్రాజెక్టు పనులపై హై కోర్టు స్టే

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కం రైల్వే ప్రాజెక్ట్ పనులపై హైకోర్టు స్టే విధించినట్టు న్యాయవాధి వి రమేష్ చంద్రవర్మ విలేకరులకు తెలిపారు.అంబేద్కర్ కొనసిమా జిల్లా పరిధిలోని శానపల్లి లంక.విలాస.మాగా%శీ%. సిరిపల్లి.తోత్తరమూడి. భట్నువిల్లి సహా 6 గ్రామాలకు సంబంధించి 64 మంది బాధితులు హైకోర్టు న్యాయవాది మంగెన శ్రీరామారావుని ఆశ్రయించడంతో కోర్టులో పిటిషన్ దాఖలు చేశారన్నారు. దీంతో కోటిపల్లి.. నర్సాపూర్ రైల్వే లైన్కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ గౌరవ హైకోర్టు స్టేటస్కో ఉత్తర్వులు ఇచ్చిందని న్యాయవాది వి రమేష్ చంద్రవర్మ తెలిపారు. పిటిషనర్లు 2013 చట్టం అమలు చేయాలని లేదా భూములు, ఇళ్లు తిరిగి ఇవ్వాలని కోరుతున్నారన్నారు. మరిన్ని వివరాలకు. తనను సంప్ర దించవచ్చని వర్మ తెలిపారు.

# ప్రొటోకాల్ ను ఉల్లంఘిస్తున్నఅధికారులు సర్పంచ్ కి లేని గుర్తింపు

## ఉద్యోగి యైన ఎంపి టిసి భర్త చే ప్రారంభోత్సవాలు

ప్రజాభూమి అమలాపురం



గ్రామ పంచాయితీ లో ప్రధమ పౌరురాలైన తన ను కాదని ఇటివల పార్టీ మారిన ఎంపిటిసి భర్త ఉద్యోగం చేస్తు గ్రామంలో రాజకీయాలు చేస్తున్నాడని విలసవిల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి ఆరోపించారు. ఈమేరకు గురువారం పత్రికాప్రకటన చేసారు. ఎంపిటిసిభర్త అయిన విల్లి మండలం వీరవల్లి పాలెం పి హెచ్చ్ సిలో పనిచేస్తు గ్రామంలో తానే సర్పంచ్ గ వ్యవహరిస్తు రాజకీయాలు నడుపుతున్నాడని ఆమే ఆవేదన వ్యక్తంచేసింది. ఉద్యోగానికి వెళ్లడం మాని రాజకీయాలు చేస్తు ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొంటు అధికారులను బెదిరిస్తున్నాధని ఆమే ఆరోపిం చింది. ప్రభుత్వ అభివృద్ధికార్యక్రమాలన్నింటిలో తలదూర్చి తానే శంకుస్థాపనలు ప్రారంభోత్సవం లు చేస్తున్నాడని చేనేత కార్మికులకు సోలార్ మిషన్లు పంపిణీ కార్యక్రమం తనకు సమాచారం ఇవ్వకుండా తనచేత కాకుండా ఎంపిటిసి చేత పంపిణీ చేయించారని ఆరోపించింది. అధికారులు తనకు సమాచారం ఇవ్వకుండా వారిని బెదిరిస్తు రాజకీయాలు చేస్తు మహిళల స్వేచ్చను హరించి వేస్తున్న అతనిపై ఉన్నతాధికారులు చర్య తీసుకోవాలని ఆమే డిమాండ్ చేసారు.

# విద్యారంగానికి కూటమి ప్రభుత్వం కృషి.

## కృత్తివెంటి కళాశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ .





ప్రజాభూమి,రామచంద్రపురం.

విద్య రంగానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం అన్నారు. రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాలలో కూటమి ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి ముందుగానే ఉచితంగా అందజేస్తున్న నోటు పుస్తకాలను కూటమి పార్టీ నాయకులు,చేతుల మీదుగా గురువారం కళాశాలలో పంపిణీ చేశారు. మొత్తం 299 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు గాను ఒకొక్కరికి ఆరు రూల్స్ నోట్ పుస్తకాలు, ఆరు తెల్లకాగితాల నోటు పుస్తకాలు అందజేశారు. వీరిలో 157 మంది జనరల్ ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్ఈసి విద్యార్థులు కాగా 142 మంది ఒకేషనల్ విద్యార్థులకు ఈ పంపిణీ జరిగింది. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఏ వీరన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మేడిశెట్టి శేషారావు, కంచుమర్తి బాబురావు, సిరిగినీడీ దుర్గ ప్రసాద్, గ్రంధాలయ అధికారి నిమ్మకాయల చక్రధర్, పిడి జంపని రఘురాం ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎలకలదిబ్బ రామాలయం అన్న సంతర్పణకు కంబాల 10,116 రూపాయలు విరాళం...





ప్రజాభూమి గోకవరం

స్థానిక తంటికొండ రోడ్డులోని ఎలకల దిబ్బ కోదండ రామాలయం ఆలయం వద్ద శ్రీరామనవమి పురస్కరించుకుని, గురువారం అన్న సంతర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ అన్న సంతర్పణ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో సీతారాములను దర్శించుకుని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అన్న సంతర్పణ కంబాల శ్రీనివాసరావు 10,116 రూపాయల విరాళాన్ని కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో ఆలయం వద్ద అన్న సంతర్పణ కార్యక్రమాలకు, జాతర ఉత్సవాలకు రామసేన తరపు నుంచి సహాయ సహకరాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమలో బీజేపీ గోకవరం మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, బత్తుల నానాజీ, దాసరి ధర్మ రాజు, కరిబండి వెంకటేశ్వరరావు, పసల గణేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు..

# ఆటో కార్మికులు సమస్యల పరిష్కారం కోసం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి సమావేశం

ప్రజాభూమి రాజమహేంద్రవరం సిటీ :



ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముందడుగు వేశారు. దీనిలో భాగంగా గురువారం సాయంత్రం ఆర్టీఓ అధికారులు, ఆటో కార్మిక నాయకులు, ఆటో కార్మికులతో స్థానిక తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు తమ సమస్యలను విన్నవించారు. గ్రీన్ టాక్స్ తగ్గించాలని, ప్రస్తుతం ఉన్న విత్ అవుట్ పరిమిట్ ఫర్ అవుట్ 10000 వేలు ఉండగా దానిని తగ్గించాలని, ఎన్ఐ కాల్ సెంటర్ విజయవాడలో ఉంటే బాగుందని తదితర విషయాలను విన్నవించారు. వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అధికారులకు సూచించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి విన్నవిస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు కాశి నవీన్ కుమార్, వర్రే శ్రీనివాస్, నల్లం శ్రీను, మస్తాన్ చౌదరి, మిస్కా జోగినాయుడు, చింతపల్లి నాని, బొర్రా చిన్ని, ఉర్లంకల లోకేష్, లచ్చిరెడ్డి వాసు, యర్రంశెట్టి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ రంగ అవసరాలకు ఇసుక నిల్వలు: కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం:



అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వర్షా కాలంలో భవన నిర్మాణ రంగ అవసరాలకు సుమారు 13 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను స్టాక్ యార్డ్ లో నిల్వల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు జిల్లాస్థాయి విశ్వ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఐదు సెమీ మెకనైజ్డ్ ఇసుక రీచులకు పర్యావరణ అనుమతులు రావడం జరిగిందని త్వరలో ఇసుక తవ్వకాల నిర్వహణ కొరకు టెండర్లు ఖరారు చేస్తూ ఈనెల 30 నాటికి ఇసుక తవ్వకాలు ప్రారంభించి స్టాక్ యార్డులకు ఇసుకను తరలించి నిల్వలు చేయడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సెమీ మెకనైజ్డ్ ఇసుక రీచ్ లు ఆపరేషన్ కొరకు కనీసం ఐదు ప్రక్క జిల్లాల విధి విధానాలపై అధ్యయనం చేస్తూ ఈనెల 16 నాటికి కార్యాచరణ సిద్ధపరచాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వారికి సూచించారు. ప్రస్తుతం పనిచేస్తున్న టాస్క్ ఫోర్స్ టీమ్ లను బలోపేతం చేస్తూ అక్రమ ఇసుక త్రవ్వకాలు రవాణాను నిరోధించాలన్నారు.ఈనెల 17న టెండర్లు పిలిచి ఈ నెల 22వ తేదీన ఫైనలైజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 16వ తేదీన సెమీ మెకనైజ్డ్ రీచుల కార్యకలాపాలపై మరొకసారి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి నిర్దిష్టమైన విధివిధానాలను కమిటీ సభ్యులు అనుమతితో ఖరారు చేయడం జరుగుతుందన్నారు.

కొత్తపేట, రావులపాలెం, కపిలేశ్వరపురం, అమలాపురంలో స్టాక్ యార్డు లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత ఏడాది కేవలం వర్షాకాలం సీజన్లో 6.25 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే నిల్వలు చేయడం జరిగిందని విస్తరిస్తున్న భవన నిర్మాణ రంగాన్ని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని దీనిని రెట్టింపు చేస్తూ 13 నుండి14 లక్షల మెట్రిక్ టన్నులు ఇసుక నిల్వలు ఉండే విధంగా కార్యాచరణ సిద్ధం చేయడం జరిగిందన్నారు. రావులపాలెం జాతీయ రహదారి-16 కు దగ్గరగా 8 లక్షలు, అమలాపురం స్టాక్ యార్డ్ లో 3 లక్షలు, తూర్పు డెల్టా గౌతమి ప్రాంతంలో 3 లక్షలు మెట్రిక్ టన్నులు నిల్వలు చేయనున్నట్లు తెలిపారు. ఉచిత ఇసుక పాలసీలో ఉన్న విధివిధానాల ప్రకారం స్టాక్ యార్డ్ లను బలోపేతం చేయాలని ఆదేశించారు. ప్రతిరోజు సుమారు 15 వేల మెట్రిక్ టన్నులు ఇసుక తవ్వకాలు నిర్వహించి స్టాక్ యార్డుకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం ఇసుక త్రవ్వకాలకు సంబంధించి మే, జూన్ మాసాలు మాత్రమే అనువుగా ఉంటాయన్నారు. స్టాక్ యార్డులు మరియు సెమీ మెకనైజ్డ్ రీచ్ లు మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. ఐదు సెమీ మెకనైజ్డ్ రీచులలో ఇసుక త్రవ్వకాలు పూర్తి స్థాయిలో చేపట్టిన అనంతరం ఒక సినీ మెకనైజ్డ్ రీచ్ ను కాకినాడ జిల్లా భవన నిర్మాణ అవసరాలకు కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం స్టాక్ యార్డు లలో కేవలం 1,92,000 మెట్రిక్ టన్నులు మాత్రమే నిల్వలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

జిల్లాలో ఇప్పటివరకు గుర్తించిన డి పట్టా భూములలో సుమారు 99,300 మెట్రిక్ టన్నులు ఇసుక నిల్వలు ఉన్నాయన్నారు. స్టాక్ యార్డులలో ఇసుక నిలువలను వినియోగదారులకు సరఫరా చేసేందుకై ముందుగా అమలాపురం స్టాక్ యార్డ్ కు చార్జీలు నిర్ణయించాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. డి పట్టా భూములలో ఇసుకను తరలించే మార్గాలలో బలహీనమైన వంతెనలు ఉన్నట్లయితే ఓవర్ లోడ్ తో వాహనాలు రాకపోకలు సాగించకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని కమిటీ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, ఆర్డీవోలు పి శ్రీకర్, కె.మాధవి, డి.అఖిల, భూగర్భ గనుల శాఖ ఏడి ఎల్ వంశీధర్ రెడ్డి, గోదావరి హెడ్ వర్క్స్ ఈ ఈ కాశీ విశ్వేశ్వరరావు, ఆర్టీవో డి.శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూ ఎస్ డిఈ పద్మనాభం, జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోఆర్డి నేటర్ సువిజయ్, ఆర్ అండ్ బి ,ఎస్ ఇ బి.రాము, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు డ్రోన్లు అవసరత

ప్రజాభూమి అమలాపురం



వ్యవసాయ రంగంలో పనులను సమర్థవంతం గా నిర్వహించేందుకు డ్రోన్లు ఎంతగానో సహాయపడతా యని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పిడి సాయినాథ్ జయచంద్ర గాంధీ అన్నారు . ఈనెల 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు కర్నూ లు ట్రిపుల్ ఐటీ డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ సాంకేతిక ప్రతినిధులు వ్యవసాయ రంగంలో డ్రోన్ వినియోగంపై శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం క్షేత్రస్థాయిలో డ్రోన్లను ప్రయోగాత్మకంగా ఏ వేమవరప్పాడు గ్రామం లో ప్రారంభించార. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ వ్యవసాయ రంగం సమర్థ వంతంగా, లాభదాయకంగా మార డానికి డ్రోన్ టెక్నాలజీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు పంటల పర్యవేక్షణ పంటల ఆరోగ్యం, ఎదుగుదల, తెగుళ్లు, వ్యాధులు మరియు పోషకాల లోపాలను గుర్తించడంలో ఎంతగానో డ్రోన్లు సహాయపడతాయన్నారు. పురుగు మందుల ను సమర్థవంతంగా, సమానంగా పిచికారి చేయడంలో ఉపయోగ పడతాయన్నారు ఈ ప్రక్రియ రైతులకు సురక్షితమైంద న్నారు. సమయం, ఖర్చులను తగ్గిస్తుంద న్నారు డ్రోన్లు నీటి పారుదల వ్యవస్థను పర్యవేక్షించి, అవసరమైన చోట్ల నీటిని సమర్థవంతంగా అందిం చేందుకు ఉపకరిస్తాయన్నారు డ్రోన్ డిజైన్ తయారి ఫ్యాక్చరింగ్ ప్రతినిధి కృష్ణ నాయక్ మాట్లాడుతూ డ్రోన్లు పంటల మ్యాపింగ్, నేల విశ్లేషణ, వనరుల వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడంలోను డ్రోన్లు ప్రమాదకరమైన పనుల ను, ఎత్తైన పంటలు, విషపూరి తమైన ప్రాంతాలలో పురుగు మందుల పిచికారి వంటి పనులను సురక్షి తంగా చేయడంలో ఉపయోగ పడతాయ న్నారు వ్యవసాయ పనులను వేగంగా, సమర్థవంతంగా పనిచేస్తూవ్యవసాయం మరింత లాభదాయకంగా మారుతుందన్నారు ఈ రంగంలో అత్యంత ముఖ్యమైన పరిణామా లలో ఒకటి డ్రోన్ల ఆవిర్భావమని, ఇవి వ్యవసాయ అనువర్తనా ల్లో సామర్థ్యం ఉత్పాద కతను పెంచ డానికి దోహద పడుతున్నాయ న్నారు.ఆధునిక వ్యవసాయంలో డ్రోన్ల పాత్ర అమూల్య మైనవని స్ప్రేయింగ్ సామర్థ్యాన్ని పంట ఉత్పత్తి దిగుబడిని మెరుగు పరచడానికినిఘా మరియు డేటా సేకరణ నుండి భద్రత వరకు, వ్యవసాయ క్షేత్రాన్ని నిర్వహించే సామర్థ్యాన్ని మెరుగుప రచడంలో డ్రోన్ల ప్రాము ఖ్యత నానాటికి పెరుగు తోందన్నారు రసాయ నాలను పంటలపై పిచికారీ చేయడానికి డ్రోన్ల వాడకం ఇప్పటికే చాలా విస్తృతంగా వ్యాపించిందన్నారు. డ్రోన్లు వ్యవ సాయ నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తు న్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డ్రోన్ టెక్నాలజీ బృంద ప్రతినిధులు శిక్షణలో ఉన్న అభ్యర్థులు పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో నిరుద్యోగ నిర్మూలన మా లక్ష్యం! :మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

## మంత్రి సుభాష్ తండ్రి సత్యం

ప్రజాభూమి రామచంద్రాపురం .




రామచంద్రపురం నియోజవర్గంలో నిరుద్యోగాన్ని రూపుమాపడమే మంత్రి సుభాష్ లక్ష్యమని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అన్నారు. రామచంద్రపురం వి ఎస్ ఎం కళాశాలలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. రామచంద్రపురం నియోజవర్గంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, బీటెక్ చదువుకున్న నిరుద్యోగులు జాబ్ మేళాకు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో అమెరికా బేస్డ్ ఏజే జెమ్స్ రిజిస్టర్ కంపెనీ సంధ్య ఆక్వా ఎక్స్పోర్ట్ (కాకినాడ) హెచ్ఆర్ వై ఎస్ ఎస్ రావు ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహించారు. తొలుత జాబ్ జాబ్ మేళాకు హాజరైన వారిని ఉద్దేశించి సత్యం మాట్లాడుతూ తమ కుమారుడు మంత్రి సుభాష్ కోరిక మేరకు ఇప్పటికే పలు జాబ్ మేళాలు నిర్వహించి, నిరుద్యోగులకు,పేద విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. సేవే సత్యం సేవే నిత్యం నినాదంతో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఫార్మా, ఆక్వా




రంగాలకు మంచి భవిష్యత్తు ఉందని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ రంగాలకు అత్యధిక ప్రాముఖ్యత ఇస్తున్నాయన్నారు. సంధ్య ఆక్వా ఎక్స్పోర్ట్ హెచ్ఆర్ వై ఎస్ ఎస్ రావు మాట్లాడుతూ జాబ్ మేళాకు సుమారు 300 మంది హాజరయ్యారు అన్నారు. కాకినాడ సమీపంలోని మూలపేటలో అంతర్జాతీయ ప్రమాణాలతో తమ కంపెనీ పనిచేస్తుంది అన్నారు. మంత్రి సుభాష్ సూచనల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ జాబ్ మేళా ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థుల ఇంటర్వ్యూల ప్రక్రియ పూర్తయిన తర్వాత వారం రోజుల్లో నియామక పత్రాలు అందిస్తామన్నారు. ఎంపికైన వారికి జీతంతో పాటు, భోజన, రవాణా సదుపాయం, ఈ ఎస్ ఐ, పిఎఫ్, సౌకర్యా లుంటాయన్నారు. కార్మిక చట్టాలను అనుసరించి అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగులైన యువతీ, యువకులు పట్ల మంత్రి సుభాష్ ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ఉన్నారన్నారు. అనంతరం ఇంటర్వ్యూకు హాజరైన వారితో ముఖాముఖి నిర్వహించి, కంపెనీ యొక్క విధి విధానాలు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్, కూటమి నాయకులు, నిరుద్యోగ యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాజులూరు బిజెపి ఆధ్వర్యంలో "పల్లెకు పోదాం".మోడీ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి.

## గ్రామ గ్రామాన బిజెపి శ్రేణులు సందడి

ప్రజాభూమి,కాజులూరు.

బిజెపి జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, పిలుపు మేరకు, కాజులూరు మండలంలో తలపెట్టిన, గావ్ చలో "పల్లెకు పోదాం" కార్యక్రమం, మండల అధ్యక్షులు పున్యమంతుల శివాజీ అధ్యక్షతన ఆపార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈమేరకు గురువారం మండలం పరిధిలో 26 గ్రామాలకు 26 మంది కార్యకర్తలను ఈ కార్యక్రమం పురస్కరించిన ఆయాచోట్ల నియమించారు. ఎంతో వాండ్లపాడులో గ్రామ గ్రామాన బిజెపి శ్రేణులతో సందడి నెలకొంది .వీరు ఆయా గ్రామాల్లో స్థానిక కార్యకర్తలందరితో కలిసి పార్టీ నిబంధనలకు లోబడి ఎనిమిది గంటలు ప్రజల వద్దకు వెళ్లి బిజెపి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందించే సంక్షేమ పథకంలో భాగంగా ఉచిత బియ్యం , ఉచిత గ్యాస్ కనెక్షన్లు, కిసాన్ రైతులకు 2000 రూపాయలు





వేయడంలో ఇళ్ళు మంజూరు విషయంలో గానీ ఇంటింటికీ కుళాయిలు , గ్రామంలో సమస్యలు ఉన్నాయో లేదో క్షుణ్ణంగా తెలుసుకుని ప్రతి ఒక్కరిని కలుసుకుని రిపోర్టు సాయంత్రానికల్లా ఇవ్వాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో భాగంగా కుయ్యేరు గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ కార్యక్రమం నిర్వహించారు అలాగే జగన్నాథగిరి ఎంపీటీసీ కొప్పన లక్ష్మి , జిల్లా ఉపాధ్యక్షురాలు తరాటం అమ్మాజీ నేషనల్ కౌన్సిల్ నెంబర్ రొక్కాల సత్తిబాబు మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శిలు నిమ్మన రాజేష్, వాసంశెట్టి రామకృష్ణ , ఓబిసి మోర్చ ఇంచార్జి జక్కా శ్రీనివాసరావు ,ఎస్సీ మోర్చా ఇంచార్జ్ పినిపే సతీష్ చంద్ర, పదాధికారులతో పాటు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోదండ రామ స్వామి కళ్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

## టిటిడి ఈవో శ్రీ జె శ్యామల రావు





ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వారి కల్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టిటిడి ఈవో శ్రీ జె శ్యామల రావు వెల్లడించారు. కల్యాణ వేదిక ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులు, శ్రీవారి సేవకులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, గ్యాలరీలలో ఉండే భక్తులకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేసిన స కల్యాణ తలంబ్రాలు, స్వామి వారి ప్రసాదం, అన్నప్రసాదాలను క్రమపద్ధతిలో అందించాలని సూచించారు. పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. వాహనాల పార్కింగ్, గ్యాలరీలోకి భక్తుల ప్రవేశం, నిష్క్రమణలో క్రమపద్ధతి పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. టిటిడి ఆధ్వర్యంలో జిల్లా అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం తరుపున స్వామి వారికి గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. స్వామి వారి మీద భక్తితో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న శ్రీవారి సేవకులను ఈవో అభినందించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులతో సంయమనంతో ఉండాలని పోలీసులను కోరారు. గ్యాలరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో టిటిడి జేఈవో శ్రీ వి వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీ హర్షవర్ధన్ రాజు, ఇతర శాఖల టిటిడి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చెప్పింది కొండంత చేసింది గుడ్డి సున్నా

## కడప జిల్లా ఉపాధ్యక్షులు వై యస్ ఆర్ సీ పీ డి వి శశికాంత్ రెడ్డి



ప్రజా భూమి తొండూరు

ఎలక్షన్స్ కి ముందు తొలి సంతకం మెగా డీఎస్సీ అన్నారు. 11 నెలులు అయిన నోటిఫికేషనే లేదు.ప్రతి ఏడాదీ జాబ్ క్యాలెండర్ అన్నాడు లోకేష్. ఇంగ్లీష్, తెలుగు క్యాలెండర్లు వెళ్లిపోయాయి కానీ జాబ్ క్యాలెండర్ ఊసే లేదు. వాలంటీర్ వ్యవస్థ కొనసాగిస్తాం అన్నారు చేయలేదు. నిరుద్యోగ భృతి అంటూ ఆశలు చెప్పాడు మరియు 18ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు 1500అని అపద్దపు మాయ మాయమాటలు చెప్పి ఓట్లు వెయ్యించుకున్న అపద్దపు ముఖ్యమంత్రి అంటూ ఎన్నికల ముందు చెప్పిన ఒక్క హామీ కూడా అమలు చేయకుండా అధికారాన్ని అనుభవిస్తూ కాలయాపన చేస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వం బాధ్యతగా ఇవ్వాల్సిన విద్యా, వైద్యం, రోడ్లు, నీళ్లు కూడా ప్రైవేటు పరం చేస్తున్నాడు నారా చంద్రబాబు నాయుడు అని ఘాటు వాఖ్యలు చేసాడు.



# చిన్నారి గుండెకు రంధ్రం

## ఆపన్న హస్తం కోసం తల్లిదండ్రులు ఎదురుచూపు...

## దయార్థ హృదయం గల దాతలు సహకరించాలి

తొండూరు ప్రజా భూమి

తొండూరు మండలం అగడూరు గ్రామానికి చెందిన ఓబయ్య, గంగాదేవి దంపతుల కుమారుడు మహిధర్ కు గుండెకు రంధ్రం ఉందని, దానికి ఆపరేషన్ చేయాలని డాక్టర్లు చెప్పారని తల్లిదండ్రులు తెలిపారు. ఇప్పటికే తమకు ఉన్న స్తోమతకు మించి రూ.15లక్షల వరకు ఖర్చు చేశామని, జీవితాతం చిన్నారి మందులతోనే ఉండాలని డాక్టర్లు చెప్పారని వారు తెలిపారు. ప్రభుత్వం, దాతలు ముందుకు వచ్చి తమకు సహాయం అందించాలని వారు కోరుతున్నారు. హృదయ గల దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని చిన్నారి తల్లిదండ్రులు కోరారు.

# ఒంటిమిట్ట శ్రీరామ కళ్యాణానికి ప్రత్యక్ష వ్యాఖ్యానం

## - డా. పసుపులేటి శంకర్



ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్టలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న శ్రీకోదండరామస్వామి వార్షిక కళ్యాణ మహెూత్సవాన్ని ప్రత్యక్షంగా వినిపించేందుకు ఆకాశవాణి కడప కేంద్రము విశేష ఏర్పాట్లు చేసింది. ఈ కళ్యాణ వేడుకపై ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని 11 మే 2025న సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు ప్రసారం చేయనున్నారు.ప్రత్యక్ష వ్యాఖ్యానానికి ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు డా. పసుపులేటి శంకర్ ను ఆహ్వానించారు. ఆయనతో పాటు వ్యాఖ్యానంలో చంద్రశేఖర్ మరియు సొట్టు సాంబమూర్తి కూడా పాల్గొననున్నారు.ఈ ప్రత్యేక కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని ఆకాశవాణి కేంద్రాల నుండి సమన్వయంగా ప్రత్యక్ష ప్రసారంగా వినిపించనుంది.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

ప్రజాభూమి, పులివెందుల



శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులు ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం నుంచి మంజూరైన భూమి రెడ్డి ఉమాదేవి బాధితురాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోనేందుకే సీఎం సహాయ నిధి ఎంతగా నో దోహదపడుతోందని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై విజిలెన్స్ విచారణ

ప్రజాభూమి, పులివెందుల

గత వైకాపా ప్రభుత్వ హయాంలో పులివెందులలో చేపట్టిన అభివృద్ధి పనులపై ఎన్డీయే ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. దీంతో గురువారం విజిలెన్స్ అధికారులు బృందాలుగా ఏర్పడి పులివెందుల పట్టణంలోని న్యాక్ బిల్డింగ్, సిమెంట్ రోడ్లు, వాటర్ ట్యాంకుల నిర్మాణ పనుల ను పరిశీలించారు. పులివెందుల నియోజకవర్గం లోని దాదాపు 350 అభివృద్ధి పనులను నాలుగు బృందాలచే విచారణ చేపట్టినట్లు సమాచారం. పాడా నిధులు దుర్వినియోగం అయ్యాయని ఫిర్యాదు మేరకు ఎన్డీఏ ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించిన విషయం విధితమే.

# ఘనంగా దంతలూరు కృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



వైకాపా నాయకులు దంతలూరు కృష్ణ జన్మదిన వేడుకలను అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మారుతి థియేటర్ సమీపంలో ఉన్న దంతలూరు కృష్ణ నివాసంలో అభిమానులు బాణాసంచా పేలుస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆయన నివాసంలో నిర్వహిస్తున్న జన్మదిన వేడుకలకు అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు ఈ సందర్భంగా జన్మదిన కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. దంతలూరు కృష్ణ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో కొర్రపాటి నవీన్,శేఖర్ రెడ్డి, భూపాల్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, హరికుమార్,షామీర్, శ్రావణ్ కుమార్ రెడ్డి, బాబా యాపిల్, రామాంజనే యులు రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఇంద్ర,అబ్దుల్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ దేశభక్తితో ప్రజలను మోసగిస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్

## డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి

ప్రజాభూమి, కడప సిటీ:




గురువారం కడప నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి మా ట్లాడుతూ అహ్మదాబాద్లో ముగిసిన 86వ అఖి లభారత కాంగ్రెస్క మిటీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పలు కీలక తీర్మానాలను ప్రకటించిందిఅని,ఈ సమావేశంలో రాహుల్ గాంధీ ప్రధాన ప్రసంగం చేశారు ఆమె అన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రజాస్వామ్య విలువలు,సామాజిక న్యాయం,హక్కు ల పరిరక్షణపై కాంగ్రెస్ పార్టీ యొక్క నిబద్ధతను స్పష్టంగా వెల్లడించారు. రాహుల్ గాంధీపేర్కొన్న ముఖ్యాంశాలు కులగణన నిర్వహణపై గట్టి డిమాండ్,సమాజంలో సామాజిక న్యాయం అమలు కావాలంటే కుల గణన అత్యవసరం అన్న రు. 50% రిజర్వేషన్ పరిమితి ని తొలగించాలన్న డిమాండ్ను పునరుద్ఘాటించారు. ఇటీవలకేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టం భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందని,ఇది మ త స్వేచ్ఛపై దాడిగా అభివర్ణిం చారు.సమాజంలో ధార్మిక గం దరగోళాన్ని పెంచే ప్రయత్నం అన్నారు.ముస్లింలు మరియు క్రైస్తవులను లక్ష్యంగా చేసుకు ని వారి జీవితాలను భయభ్రాం తుల్లోకి నెట్టడం పెద్ద నేరమని ఆయన విమర్శించారు. సమస్యల నుంచి దృష్టి మళ్లించేం దుకు పార్లమెంట్లో డ్రామాలు అన్నారు.దేశానికి ఎదురవుతున్న అసలు సమస్యలపై చర్చ కు మళ్లించకుండా బీజేపీ ప్రభు త్వం కల్పిత వ్యవహారాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తు న్నదని విమర్శించారు.ఇకపై కాంగ్రెస్ పార్టీకి బలమైన ఆధా రంగా జిల్లా కాంగ్రెస్ కమిటీలు, జిల్లా స్థాయి నాయకత్వం నిల వాలని, అదే పార్టీ నిర్మాణానికి మూలస్తంభంగా మారాలని తెలిపారు అని ఎన్ డి విజయ జ్యోతి చెప్పారు. ఈ సమావేశంలో న్యాపథ్ అనే పేరుతో తీ ర్మానం ఆమోదిం చబడింది ఈతీర్మానంలో పేర్కొనబడినవికాంగ్రెస్ పార్టీ దేశభక్తి భావన అనేది ప్రజలను ఏకం చేసే వి లువలపై ఆధారపడి ఉంది.మిగిలినవారు ప్రదర్శించే నకిలీ దేశభక్తి ప్రజలను విభజించే ఆలోచనలతో నిండి ఉంది. సెక్యులరిజం పట్ల కాంగ్రెస్ నిబద్ధత భారతదేశ పౌరాణిక సంస్కృతి నుండి స్ఫూర్తి పొందింది. సారాంశంగా చెప్పాలంటే, సామా జిక న్యాయం,మత స్వేచ్ఛ,ప్ర జాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ధైర్యంగా నిలుస్తుం దని ఈ సమావేశం నిరూపించింది. దేశాన్ని విభజించే బీజేపీ విధానాలను ప్రజలు గుర్తించాలని ఎఐసి సి విజ్ఞప్తి చేసింది.విలేకరుల సమావేశంలో కడప అసెంబ్లీ సమన్వయకర్త బండి జకరయ్య, నగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్,సయ్యద్ గౌస్ పీ ర్ ,అబ్దుల్ సత్తార్, మైనుద్దీన్, సంజయ్ కాంత, హమీద్, ఖా దర్ ఖాన్, రహమతుల్లా ఖాన్, షేక్ నీలం, సిరాజుద్దీన్, కమల్ బాషా, ముబారక్, హరిప్రసాద్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పగలే వెన్నెలాయే .. కరెంట్ బిల్లు మోపెడు ఆయే ఒకే కరెంటుస్తంభానికి రెండు లైట్లు

## మున్సిపాలిటీలో వీధి దీపాలు నిల్

ప్రజాభూమి, పులివెందుల



మున్సిపాలిటీ పరిధిలో ఒక్క కరెంటు స్తంభానికి రెండు లైట్లు దర్శనమిస్తున్నాయి. ఎవరైనా మా వీధిలో లైట్లు వెలగ లేదు అంటే మున్సిపాలిటీలో వీధి దీపాలు లేవని అధికారులు చెబుతున్నారు. కానీ ఒక స్తంభానికి రెండు లైట్లు వేసేందుకైతే అధికారులు సిద్ధంగా ఉన్నారు. అది కూడా ఆప్ చేసేందుకు వీలు లేకుండా డైరెక్ట్ గా కనెక్షన్ ఇవ్వడంతో పగలు రాత్రి అని తేడా లేకుండా వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. దీంతో రోడ్డు వెంబడి వెళ్లే పాదాచారులు పగలే వెన్నెలాయే అని అనుకుంటున్నారు. మున్సిపాలిటీ వాళ్లను వీధి దీపాలు మా వీధిలో కాలిపోయాయి బిగించండి అంటే వీధిదీపాలు కొరత ఉంది వస్తానే బిగిస్తాం అంటున్నారు. మరి ఒక్క స్తంభానికి రెండు వీధి దీపాలు ఎలా వేశారు అర్థం కాలేదని ప్రజలు అంటున్నారు. మున్సిపాలిటీలో విద్యుత్ బకాయి లు కోట్లల్లో ఉన్నప్పటికీ పగలు కూడా ఈ విధంగా లైట్ వెలిగితే ఎంత బిల్లు వస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది అని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఒక్క విద్యుత్ స్తంభానికి ఒక లైటు వేస్తే బాగుంటుందని, అది కూడా స్విచ్ కంట్రోల్ తో ఆప్ చేసే విధంగా పెడితే ఇంకా బాగుంటుందని కరెంట్ బిల్లు తగ్గే అవకాశం కూడా ఉందని వారు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రెండు లైట్లు ఉన్నచోట ఒకటి తీసివేసి లేని చోట బిగించాలని ప్రజలు పురపాలక శాఖను కోరుతున్నారు.

# ట్రిపుల్ ఐటీ ఏఓ ప్రతిభా అవార్డుకీ ఎంపిక- సాహిత్యం, విద్య, సామాజిక సేవ రంగంలో విశేష కృషి

## - ఈనెల 13న అవార్డు ప్రదానం

ప్రజాభూమి, వేంపల్లె



ఇడుపులపాయలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ పరిపాలన అధికారిగా, అలాగే కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పెనుగొండ రవికుమార్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభా అవార్డుకీ ఎంపికైనట్లు సౌత్ రన్ ప్రైవేట్ అధ్యాపక, ఉపాధ్యాయ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పి.నాగయ్య వెల్లడించారు.

డాక్టర్ రవికుమార్ గత పన్నెండేళ్ల నుంచి అంకితభావం, క్రియాశీలకంగా ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో పనిచేస్తూ ట్రిపుల్ ఐటీ అభివృద్ధికి పాటుపడుతూ అంతర్జాతీయంగా ప్రతిష్టాత్మకమైన జపాన్ దేశంలోని ఏఐజెడ్ యు యూనివర్సిటీలో పరిశోధనలు చేశారన్నారు. సాహిత్యం, విద్య, సామాజిక సేవ రంగంలో విశేష మైన కృషి చేసినందుకు, ఆ సేవలను గౌరవిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అవార్డుకీ ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈనెల 13న గుంటూరు లోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఈ పురస్కార అవార్డు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. ఆర్జియూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.విజయ కుమార్, రిజిస్ట్రార్ అమరేంద్ర కుమార్ సంద్రా, ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా లు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# పేదోళ్ళ సొంతింటి కల కూటమి ప్రభుత్వం.. తీర్చేది ఎప్పుడు? సీపీఐ

## అర్హులైన వారందరికీ ఇల్లు ,ఇంటి స్థలాలు, బంజరు భూమి వెంటనే ఇవ్వాలి.

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్డమాను వీరశేఖర్ డిమాండ్

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల మండలంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం, సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు వీరశేఖర్, మాట్లాడు తూ పేదవాడి ఇళ్ల గురించి గొప్పగా చెప్పే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కాలయాపన చేయకుండా వెంటనే పరిష్కరించాలని వారన్నారు అలాగే అర్హులైన వారందరికీ రెండు సెంట్ల ఇళ్ళ స్థలాలు, ఏర్పరచాలి, ఇల్లు ఇవ్వాలని, భూ అక్రమ దారుల నుండి భూమి స్వాధీనం చేసుకొని బంజర భూమి కేటాయించాలని, ఇళ్ళు లేని పేదలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టణ ప్రాంతాల్లో రెండు సెట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇండ్ల స్థలం మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, సచివాలయాల్లో ఇచ్చిన 350 అప్లికేషన్ను ఎంక్వయిరీ చేసి అర్హుల జాబితా తేల్చి , కుటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకునే ప్రభుత్వం అని నిరూపించుకోవాలని వారు కోరారు.అదేవిధంగా తిరుపతి రెడ్డి కాలనీ వాసులకు జీవో నెంబర్ 30 ప్రకారం క్రమబద్ధకరించి వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు అన్నారు.నేటి పాలక ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకారం కాలయాపన చేయకుండా గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు ఎకరాల బంజర భూమి ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ అలుపెరగని పోరాటం చేస్తున్నదని చేస్తూ ఉంటుందని పేదవాడి కళ నెరవేరేంతవరకు పోరాటం ఆపదని వారి హెచ్చరించారు. అలాగే ఇంటి పట్టాల సాధన కోసం కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు, ఆర్డీవో ఆఫీస్ వద్ద ధర్నా, నియోజకవర్గాల వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో జరుగుతున్న కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్దిష్ట సమయాన్ని కేటాయించుకుని ప్రజలకు, పట్టాలు పంపిణీ చేయాలని వారి కోరారు లేనిపక్షంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట దీక్షలు చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, కార్యవర్గ సభ్యులు పివి రమణ, కేశవ,సలమాల చెన్నయ్య, సునీల్, ప్రసాద్, మండల నాయకులు రవీంద్ర, శ్రీనివాసులు షాహిదా, విశ్వాసమా ,జ్యోతి, బాలమ్మ, రామసుబ్బయ్య, చంద్ర, అధిక సంఖ్యలో మహిళలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో సతమతమవుతున్న ప్రజలు

## దేశంలోనే అత్యధికంగా పెట్రోల్ ,డీజిల్ రేట్లు ఏపీలోనే

## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

## ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



గ్యాస్ సిలెండర్ రేట్లు పెంచడం అమానుషమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి అన్నారు. సామాన్యుడి వంటింట్లో గ్యాస్ ధరలు మంటలు పుట్టిస్తున్నాయన్నారు. గత కొన్ని రోజులుగా వాణిజ్య సిలెండర్ ధరలను పెంచుతూ వస్తున్న ప్రభుత్వం తాజాగా గృహ వినియోగ దారులకు వాత పెట్టిందన్నారు. వంట గ్యాస్ ధరను కేంద్రం రూ 50 పెంచి పేద,సామాన్య జనం నడ్డివిడిచిందన్నారు. ఉజ్వల్ యోజన పథకం క్రింద అందచేసే సిలెండర్ పై కూడా రూ 50 భారాన్ని మోపారాన్నారు.సామాన్య, మధ్య తరగతి ప్రజలకు గ్యాస్ ధరలు భారం అవుతున్నాయన్నారు.14.2 కేజీల ఎల్ పి జి గ్యాస్ సిలెండర్ ధర రూ 853 నుంచి రూ 903కు చేరిందన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న సామాన్యుడిపై మూలిగేనక్కపై తాటిపండు పడ్డట్టు సిలెండర్ రేటు పెంచడం భారంగా మారిందన్నారు.కూరగాయల ధరల నుంచి కిరాణా సరుకుల వరకు ధరలు పెరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్లో భాగంగా ప్రవేశపెట్టిన దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు చాలామందికి అందడం లేదన్నారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేయనున్నట్టు ప్రకటించారని, ముందుగా వినియోగదారులు సిలిండర్ ధర ఏజెన్సీలకు చెల్లించాలని, రెండు రోజుల్లో ఆ డబ్బులు మొత్తం సబ్సిడీ కింద వినియోగదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారన్నారు.ఈ మేరకు తొలివిడత కింద ఇప్పటి వరకూ ముప్పై, నలభై శాతం మందికి సిలిండర్ రాయితీ డబ్బులు వారి ఖాతాకు జమ కాలేదన్నారు.తొలి సిలిండర్ సరఫరాకు మార్చి 31 న గడువు ముగిసిందని, ఏప్రిల్ 1 నుంచి రెండవ సిలెండర్ పంపిణీ పక్రియ మొదలైందన్నారు. మొదటి సిలిండర్ సబ్సిడీ తమకు వర్తిస్తుందో లేదోనని మిగిలిన గ్యాస్ వినియోగ దారులు ఆందోళన చెందుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి కోరారు.

ప్రజాభూమి



## ఆగరాల పంచాయతీ మహిళలతో పులివర్తి సుధారెడ్డి ముఖాముఖి కార్యక్రమం..!

ప్రజాభూమి, చంద్రగిరి:



మండల పరిధిలోని ఆగరాల పంచాయతీలో పులివర్తి సుధా రెడ్డి మహిళలతో ముఖాముఖి కార్య క్రమం నిర్వహించారు. అగరాల పంచాయతీకి విచ్చేసిన పులివర్తి సుధా రెడ్డికి మహిళలుకర్పూర హార తులు పట్టి, తిలకం దిద్ది, గజమాలతో ఘన స్వాగతంపలికారు. ముఖాముఖి కార్యక్రమానికి విచ్చేసిన మహిళలను ఆప్యాయంగాపలకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తొమ్మిది నెలల్లో ఆగరాల పంచాయతీలో పలు అభివృద్ధి పనులు చేసినట్టు ప్రజలకు వివరించారు. అనంతరంఆగరాల పంచాయతీలోని సమస్యలను మహిళలను అడిగి తెలుసు కొని,ప్రజల నుండి అర్జీలను స్వీకరించి, పరిష్కారమయ్యే పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మహిళలకుహామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## స్వమాక్స్ కార్యాలయంలో మహాత్మ జ్యోతి రావుపూలే జయంతి వేడుకలు..!

ప్రజా భూమి,చంద్రగిరి:



చంద్రగిరిలోని స్వర్ణముఖి మహిళా పరస్పర సహకార సంఘంకార్యాలయం లోమహాత్మ జ్యోతిరావు పూలే 198వజయంతికార్యక్రమాన్ని గురువారం స్వమాక్స్ అధ్యక్షురాలు శివకుమారి అధ్యక్షతన జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్వమాక్స్ సిఇఓ సంగీతం విశ్వనాథ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావుపూలే అందరికీ విద్య, సామా జిక న్యాయం కొరకు జీవితాంతం పోరాడిన మహా గొప్ప వ్యక్తిగా, భారతదేశంలో బడుగు, బలహీన వర్గాల వారికి ఆదర్శంగా నిలిచారన్నారు. నేటి యువకులు,రాజకీయ నాయకులు మహాత్మ జ్యోతి రావు పూలే అడుగుజాడల్లో సాంఘిక న్యాయం కొరకు నడవాలనికోరారు. ఈ కార్యక్రమంలో స్వమాక్స్ అధ్యక్షురాలు శివకుమారి, కార్యవర్గ సభ్యులు షర్మిల, నారాయణమ్మ, పద్మశ్రీ, జగదీశ్వరి సిఇఓ సంగీతం విశ్వనాథ్ సిబ్బంది రామనాథరెడ్డి, సుబ్రమణ్యం, ఉమ, జయరామరెడ్డి, వెంకటేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## పూలే జయంతి రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా ఘనంగా జరుపుకుందాం



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమాన్ని 11-4-2025 శుక్రవారం రోజు మీమీ ప్రాంతాల్లో జ్యోతిరావు పూలే విగ్రహానికి గాని చిత్రపటానికి గాని పూలమాల వేసి ఘన నివాళులు అర్పించాలని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ.రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి.శంకర్.పిలుపునిచ్చారు ..పూలే చేసిన సమాజ సేవల గురించి ప్రతిఒక్కరికి అవగాహన కల్పించాలని కోరారు

## బిజెపి ఆధ్వర్యంలో పల్లెలకు పోదాం కార్యక్రమం

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మార్కాపురం అసెం బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు ఆధ్వర్యంలో గావు చలో కార్యక్రమంలో భాగంగా పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా మార్కాపురం మండలం నికరంపల్లె గ్రామంలో బిజెపి నాయకులు పర్యటించడం జరిగినది రచ్చబండ కార్యక్రమం నిర్వహించి అంగన్వాడీ కేంద్రాన్ని గ్రామ సచివాలయాన్ని గ్రామంలో ఉన్న పురాతన శివాలయాన్ని సందర్శించి దేవాలయంలో స్వచ్ఛభారత్ నిర్వహించి సచివాలయంలో ఉన్న వెల్ఫేర్ ఆఫీసర్ వసుంధర గారితో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క పేదవారికి అందేటట్లు చూడాలని మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి పివి కృష్ణారావు కోరారు దేశానికి పల్లెలే పట్టుకొమ్మని నినాదంతో ఎన్డీఏ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధానమిస్తుందని కృష్ణారావు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి మర్రిపూడి రామకృష్ణ సాని కొమ్మ వెంకటేశ్వర రెడ్డి ఎస్సీ సెల్ నాగరాజు మండల ఉపాధ్యక్షులు చదలవాడ సుబ్బారెడ్డి ఆఫీస్ ఇంచార్జి దండ బోయిన రాజు తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగావాడేల కృష్ణ ప్రసాద్

ప్రజాభూమి మార్కాపురం



ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా, మార్కాపురంనియోజకవర్గం తర్లుపాడు గ్రామం కు చెందిన ప్రకాశం జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ వాడేల కృష్ణ ప్రసాద్ ని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులుli గా నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది

## శ్రీ శక్తి పీఠంలో పంచమ వార్షిక బ్రహ్మోత్సవములు ఆరంభం

ప్రజాభూమి, రామచంద్రపురం



తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం రాయల చెరువు సమీపంలో వెలసియున్న శ్రీ శక్తి పీఠం పంచమ వార్షిక బ్రహ్మోత్సవములు గురువారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు భాగంగా కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి వారి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతజీ శ్రీ రమ్యానంద భారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో పీఠమునకు విచ్చేసిన అందరు భక్తుల చేత లోక కళ్యాణార్థం శ్రీ అధర్వణ పాతాళ ప్రత్యంగిరా దేవి, శ్రీ పాతాళ వారాహి దేవి సహిత శ్రీ శక్తికాళీ మంత్ర హెూమము, స్వామి అమ్మవార్లకు విశేషాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో భక్తులందరూ ప్రత్యేక పూజలు చేసి స్వామి అమ్మవార్లను పూజించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజల ఆరోగ్యం పై అలసత్వం వద్దు- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె

గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం పై వైద్యశాఖ అధికారులు అలసత్వం చూపకుండా వైద్య సేవలు అందించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు బీజేపీ దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న గావ్ చలో అభియాన్ (పల్లెకు పోదాం) లో భాగంగా పాములూరు గ్రామంలో వున్న విలేజ్ హెల్త్ సెంటర్ ను పరిశీలించి అనంతరం అక్కడి ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ (అందరి అభివృద్ధి కోసం అందరిని కలుపుకొని) దేశ సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని చెప్పారు. అంత్యోదయ సిద్ధాంతం అంటే సమాజంలోని చిట్ట చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ



సంక్షేమ పథకాలు అందడమే ధ్యేయంగా మోడీ పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు సర్పంచ్ ల ఖాతాల్లో వేయడం జరుగుతుందని చెప్పారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పరుగులు పెడుతోందని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు లబ్ది పొందాలని అన్నారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన ద్వారా ఇల్లు, కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు ప్రతి ఏడాది పెట్టుబడి సాయం కింద ఆరు వేల రూపాయలు, ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన బ్యాంకింగ్ సేవలకు ప్రాప్యత కల్పించడం ద్వారా ఆర్థిక చేరికను పెంచడం, మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశీయ తయారీ మరియు పెట్టుబడులను ప్రోత్సహించడం, ఆయుష్మాన్ భారత్ ద్వారా బలహీన వర్గాల ప్రజలకు ఆరోగ్య భీమా కవరేజ్ చేయడం, వంటి అనేక కార్యక్రమాలతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ధీరుడు మోడీ అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగల చంద్ర, దేవిరెడ్డి శసేంద్ర కుమార్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ వేసూతల కాటంరాజు దేవస్థానం చైర్మన్గా గుమ్మా గంగరాజు

ప్రజాభూమి మార్కాపురం:

మార్కాపురం రాష్ట్రంలో ప్రసిద్ధి పొందిన శ్రీ వేసూతల కాటంరాజు దేవస్థానం పాలకమండలి చైర్మన్ గుమ్మా గంగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్లో యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి పీఎల్పీ యాదవ్ అధ్యక్షతన యాదవ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పీఎల్పే మాట్లాడుతూ కాటంరాజు దేవస్థానం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని కోరారు. ఇటీవల జరిగిన కాటంరాజు తిరుణాల సందర్భంగా జరిగిన



అభివృద్ధి కార్యక్రమాలకు వైపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్బాబు అందించిన సేవలు మరువలేనివని అన్నారు. కాటంరాజు దేవస్థానానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం రహదారిని నిర్మించాల్సిన అవసరం ఉందని ఇందుకు సంబంధించి సంబంధిత అధికారులకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని అన్నారు. నూతన చైర్మన్ గా ఎన్నికైన గుమ్మా గంగరాజు మాట్లాడుతూ తనపైన ఎంతో నమ్మకంతో కాటంరాజు దేవస్థానం పాలకమండలి చైర్మన్ బాధ్యతలను అప్పచెప్పిన యాదవ సంఘం ప్రతినిధులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. దేవస్థానం అభివృద్ధి కోసం అవిరాల కృషి చేస్తానని ఈ సందర్భంగా మీ అందరి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ప్రతినిధులు ఒంటేరు నాగేశ్వరరావు గుమ్మా బాల నాగయ్య, సుబ్బారావు, పిన్నిక చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## 16 న కనిగిరిలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరుకానున్న రాష్ట్ర మంత్రి బాల వీరాంజనేయ స్వామి,

ప్రజాభూమి మార్కాపురం.

మార్కాపురం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం తుది శ్వాస వరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి రాజీలేని పోరాటాలను కొనసాగించి రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈనెల 16 వ తేదీ కనిగిరి పట్టణంలో నిర్వహించినట్లు ఆర్యవైశ్య అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండు రాకేష్ లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో



పాల్గొనాలని కోరుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా లతో పాటు శాసనసభ్యులు, ఎంపీ మరియు జిల్లా అధికారులను కలిసి స్వయంగా ఆహ్వానించినట్లు వారు తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఒక్కొక్క నెలలో ఒక్కొక్క జిల్లాలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగా మొదటగా ఆ మహనీయుడు జన్మించిన నాటి నెల్లూరు జిల్లా నేటి ప్రకాశం జిల్లాలో ఉన్న కనిగిరి ప్రాంతంలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా జరుగుతున్న అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలకు జిల్లాలోని ఆర్యవైశ్యుల తో పాటు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు పార్టీలకు, వర్గాలకు రహితంగా పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దుండు రాకేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణలు కోరారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం- కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

రైతు బాగుంటే ఊరు బాగుంటుందని, రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ముచ్చుకోన ప్రాంతంలో సాగు నీటి ఎద్దడి ఏర్పడింది. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్లలో నీరు ఇంకిపోయింది. దీంతో రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని తోలుకుంటున్నారు. జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి ఈ విషయాన్ని తుంగభద్ర ప్రాజెక్టు హై లెవల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన రెండు రోజుల క్రితం ముచ్చుకోన



ప్రాంతాన్ని పరిశీలించారు. ముచ్చుకోన పంప్ హౌస్ లో మోటార్లు గత ఆరు సంవత్సరాలుగా పనిచేయడం లేదని అధికారులు తెలిపారు. మోటర్లు తొందరగా బాగు చేయించాలని అధికారులకు, జిల్లా కార్యదర్శి జయరామి రెడ్డి కి సూచించారు. దీంతో జయరామిరెడ్డి గురువారం మెకానికల్ డిపార్టుమెంటు కు సంబంధించిన వారితో ముచ్చుకోన పంప్ హౌస్ ను పరిశీలించారు. దాదాపు 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని మెకానిక్ లు తెలుపగా స్పందించిన జయరామిరెడ్డి తన సొంత నిధులు వెచ్చిస్తానని మోటార్లు తొందరగా బాగు చేయించి నీటిని విడుదల చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం లో ఏ ఒక్క రైతు ఇబ్బందులు పడకూడదని అన్నారు. ఈ విషయమై ఆయన ఈఈ రాజశేఖర్ తో ఫోన్ లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, ఆదిత్యా రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## చంద్రగిరి లోబిజెపి అసెంబ్లీ క్రియాశీలక సభ్యుల సమావేశం..!

ప్రజాభూమి, చంద్రగిరి:

భారతీయ జనతా పార్టీ చంద్రగిరి అసెంబ్లీ క్రియాశీలక సభ్యుల సమావేశం చంద్రగిరి వైసీఎంఆర్ కళ్యాణ మండపంలో నందు జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ రాజు జిల్లా బిజెపి అధ్యక్షుడు సా మంచి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెనుబాల చంద్రశేఖర్, మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. వెంకటముని పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గురువారం సుబ్రహ్మణ్యం యాదవ్ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భముగా





జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టినటువంటి కేంద్ర అభివృద్ధిపథకాలనుగ్రామలుకు తీసుకువెళ్లాలని సూచించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పుట్టుక మరియు పార్టీ ఏ విధంగాఎదిగిన ఎదిగిన విషయాన్ని ప్రస్తావించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పెనుబాల చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్టీలో ఏ విధంగా ప్రజా ప్రతినిధులు గెలిచిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల మండల ప్రెసిడెంట్ లు, అన్ని మండలాల అధ్యక్షులుతో పాటు జిల్లా కార్యదర్శి హరినాథ్ రెడ్డి , శ్రీధర్ బాబు , చైతన్య రెడ్డి సునీల్ కుమార్, దీనదయాల్ నాయుడు, దొరస్వామి, కృష్ణమూర్తి, జనార్ధనాయుడు, ప్రభాకర్ నాయుడు,బీజేవైఎంఈశ్వర్, లక్ష్మీదేవి, బిజెపి సీనియర్ నాయకులు మునిగంగి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండోడు కణం రోడ్డు ను పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి,రామచంద్రాపురం

రామచంద్రపురం మండలంలోని కొత్త నెన్నూరు నుండి టిటి కండ్రిగ వరకు ఉన్న రాజుల కాలం నాటి గుండోడు కణం రోడ్డు అభివృద్ధి పనులను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గురువారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రోడ్డు అభివృద్ధి పనుల పై పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ రోడ్డు అభివృద్ధి పనులు త్వరత గతన పూర్తవుతున్నాయన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. సుమారు 30 గ్రామాల ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న గుండోడు కణం రోడ్డు అభివృద్ధి చెందితే ఈ 30 గ్రామాల ప్రజలకే కాక ప్రక్కన ఉన్న చిత్తూరు జిల్లా లోని అనేక గ్రామాలు ప్రజలకు, వడమాల పేట లోని పలు గ్రామాల ప్రజలకు తిరుపతికి వెళ్లడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ఎంతటి భారీ వర్షం పడి రాయల చెరువు పూర్తిగా నిండి రోడ్డుపైకి వర్షం నీరు వస్తే ఆ రోడ్డు మార్గం



నిలిచిపోతుంది. అయితే ఈ గుండోడు కనుమ రోడ్డు ఎంతటి భారీ వర్షాలు పడినా రోడ్డు మార్గానికి ఎటువంటి ఆటంకం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677